JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 315 04 శనివారం జూలై 2026 ఎడిటర్ గుంటపల్లి స్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# అప్పులపై వాస్తవాలు చెబితే కేటీఆర్, హరీశ్‌కు అక్కసు

జనసైన్యం సిటి

కరీంనగర్ విచ్చేసిన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి చొప్పదండి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం వి-పార్క్ హోటల్ వద్ద ఘన స్వాగతం పలికారు.

అనంతరం పీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ నేతలతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిన్న నేడు జరుగుతున్న తతంగాన్ని ప్రజలు చూస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో ఉన్న వాస్తవాలు చెప్పినందుకు హరీష్ రావు కేటీఆర్ అక్కసు వెళ్ళగకుతున్నారు. కార్పొరేషన్ వ్యవస్థతో సొసైటీలు ఏర్పాటు చేసి ముందస్తు ఆలోచన లేకుండా ఇష్టం వచ్చినట్లుగా అప్పులు తీసుకురావడం వల్ల నేడు ప్రజలపై భారముగా మారింది .2023 కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నెలకు 60 వేల కోట్ల రూపాయలు గత ప్రభుత్వం చేసిన అప్పులకు వాయిదా పద్ధతిలో వడ్డీలు కడుతున్నాం ఇది వాస్తవం. వాళ్ళు చేసినా అప్పు ఎనిమిది లక్షల కోట్ల పై మాటే.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ కు మరొకసారి అధికారం ఇస్తే రాష్ట్రానికి కుదవ బెడతారని ప్రజలు బి ఆర్ ఎస్ ను గద్దె దింపినారు.తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 0 సీట్లు ఇచ్చి, వారి పరిపాలనకు వారి పార్టీకి స్వస్థ పలికినారు. పదేళ్ల కాలంలో డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు, ప్రభుత్వ ఉద్యోగాలతో ప్రజలకు ఎన్నో ఆశలు చూపించి మోసం చేస్తే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కన్న కళలను నెరవేరుస్తుంది. ప్రతి నియోజకవర్గంలో మూడు వేలకు పైగా ఇందిర మైండ్లను నిర్మిస్తుంది ఇప్పటివరకు దాదాపు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను కల్పించడం జరిగింది.

వారి హయాంలో నాలుగైదు వేల రూపాయలు కరెంటు బిల్లులు చెల్లిస్తే మా ప్రభుత్వం 200 యూనిట్ల వరకు పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఉచిత విద్యుత్ అందిస్తుంది. 15 ఊరడించి పదివేల రుణమాఫీ మీరు చేయకపోతే మేము ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది .కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలను గోదావరి




పాలు చేశారు .నాటి కరీంనగర్ జిల్లా సిరిసిల్లలో మీ కనుసన్నలలో నడిచిన ఇసుక మాఫియా, నేరెళ్ల బాధితులను సంసారానికి పనికిరాని విధంగా కొట్టిన తీరు నాకు తెలుసు, అడ్డుపడిన యువకులను పోలీసులతో కొట్టించిన సంఘటనలు తెలుసు, బిఆర్ఎస్ చేసిన ప్రతి నిర్వాకం ప్రజల మనసుల్లో ఉంది.రాష్ట్రంలో ప్రజలు మెచ్చిన సమర్ధవంతమైన పరిపాలన కొనసాగుతుంది, పదేళ్లలో 25వేల విదేశీ పెట్టుబడింది తీసుకురాలేకపోయారు, ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ఆరు లక్షల కోట్ల విదేశీ పెట్టుబడిని తీసుకురావడం జరిగింది .అభివృద్ధి సంక్షేమం సమానంగా కొనసాగుతున్నాయి.స్థానిక జిల్లా వాసి బండి సంజయ్ బిఆర్ఎస్ కాంగ్రెస్ ఒకటని అంటున్నారు, పదేళ్ళు కేంద్రంలోని మోడీ సర్కారుకు బిఆర్ఎస్ అన్ని విధాలుగా సహకరించిన విషయం మరిచారు.రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలు, పార్లమెంట్ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నికల్లో తలాకు బిల్లు ఆఖరికి రైతు వ్యతిరేక చట్టాలకు కూడా బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు బిజెపికి ఓటు వేసినారు .రూపాయి కారు ఒప్పందంతో ఢిల్లీలో పని చేసినారు ఇక్కడ మాత్రం పైకి శత్రువులుగా నటించారు .జాతీయ బిజెపి అధ్యక్షులు వస్తే ఏదో జరిగిపోయిందని బండి సంజయ్ అంటున్నారు కానీ పట్టుమని 2,000 మందిని కూడా పోగు చేసుకోలేకపోయారు, మిథున్ నబీ గారి ప్రతి సమావేశం అట్టర్ ఫ్లాప్ అయ్యింది. వీరు రాష్ట్రాన్ని వెలగబెడతారు అంటే ఎవరు నమ్ముతారు . 11 సంవత్సరాల పైగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి సామాన్యునికి ఏమి ఒరగ బెట్టింది, రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు.ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కుదవ పెట్టినారు కొన్ని సందర్భంలో అన్ని వేసినారు, వేల సంఖ్యలో ఉద్యోగులను కూడా తొలగించినారు .పెట్రోల్ డీజిల్ ధరలను అమాంతంగా పెంచి సామాన్యుడు వాహనం నడపడానికి భయపడే విధంగా వ్యవస్థను తయారు చేశారు .మన్మోహన్ సింగ్ హయాంలో క్రూడాయిల్ ధర అంతర్జాతీయ స్థాయిలో ఎక్కువగా ఉన్నప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించి సామాన్యులకు అందించాము ఇప్పుడు క్రూడ్ ఆయిల్ ధర తక్కువగా ఉన్నప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడంతో నిత్యవసరాల ధరలు పెరిగి సామాన్యులు విలవిల లాడుతున్నారు.అదానీలను అంబానీలను, సంపన్నులను పెంచి పోషించడం తప్ప మోడీ ఏం ఘనత సాధించారో ప్రజలకు చెప్పాలి .మతాలు కులాలు మధ్య చిచ్చుపెట్టి గెలవాలని చూసే మీకు తెలంగాణలో నూకలు చెల్లినాయి.దేవుడి పేరుతో ఇంకా ప్రజలను మోసం చేయాలని చూస్తే వారు నమ్మే పరిస్థితి లేదు.మాకు ఏ పార్టీ ఏమి ఇచ్చిందని, మా జీవన ప్రమాణాలు ఏమైనా పెరిగినయా అని ప్రజలు అడుగుతున్నారు. 12న్నర సంవత్సరాలలో అది బిజెపి వల్ల కాలేదు .ఎవరివల్ల తమ జీవితాలు బాగుపడతాయి అని ప్రజలు గమనిస్తున్నారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా పనిచేస్తుంది.ఈ రాష్ట్రంలో జరిగిన సర్పంచ్ మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు నిలిచినారు. రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపు జెండా ఎగురవేసి మరొకసారి అధికారం చేపడతాము ..ఈ విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్నూరు కాపు కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఊట్కూరు నరేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరేపల్లి మోహన్, హుజురాబాద్ నియోజకవర్గం ఒడితల ప్రణవ్, రాజన్న సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్లు ఆకుల నరసయ్య, మహేష్, నాయకులు ఉప్పుల అంజని ప్రసాద్, అన్నమనేని నర్సింగరావు, వెలిచాల తిరుమలరావు, మల్లికార్జున రాజేందర్, ఎం డి తాజ్, కొర్వి అరుణ్ కుమార్,ముత్యం శంకర్ గౌడ్, గుమ్మడి రాజ్ కుమార్,వరాల నర్సింగం, ఆకుల ఉదయ్, కాంతాల జగన్ రెడ్డి, పడాల అజయ్ గౌడ్, మునిగంటి అనిల్,భాస్కర్ నాయక్, పర్వత మల్లేశం, సిరాజు హుస్సేన్, పత్తి కృష్ణారెడ్డి, వాసిరెడ్డి దుర్గారెడ్డి, వంగల విద్యాసాగర్, పడిశెట్టి భూమయ్య, రామిడి రాజిరెడ్డి, పంజాల స్వామి గౌడ్, చర్ల పద్మ, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, ముద్ద సాని క్రాంతి, రాచర్ల పద్మ, కుంభాల రాజు కుమార్, మీస రమాదేవి, ఇమ్రాన్, మంద మహేష్, హస్త పురం రమేష్, ఎండి చాంద్, పోరండ్ల రమేష్, ఫహాద్,ఎర్ర శ్రీనివాస్, బొబ్బిలి విక్టర్,సరోజ,వీర దేవేందర్, కపిల్ మాధవ్, సుదర్శన్,ఇమ్రాన్ గని, సత్తినేని శ్రీకాంత్, గడ్డం శ్రీనివాస్, ఉప్పరి విశాల్, గంగుల దిలీప్, గున్నాల రమేష్, మాలోతు మహాలక్ష్మి, బాబుల్ వర్మ, అజయ్ గౌడ్, శుకూర్, ఆరిఫ్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, హసీనా, శిల్ప, పెంట శేఖర్, కర్రె పావని, రంగా నాయక్, హనీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళుండి చూడలేని కౌశిక్ రెడ్డి.

జనసైన్యం సిటి

సమగ్ర ఓటు సవరణలో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని,దానికి సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత బిఎల్ఓ,బిఎల్ఏలను సంప్రదించాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.శుక్రవారం రోజున హుజురాబాద్ పట్టణంలోనీ 14,17 వార్డులలో సర్ పై ఇంటి ఇంటికి తిరుగుతూ సవరణ ప్రక్రియ గురించి ఆరా తీశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బీహార్,పచ్చిమ బెంగాల్ లో జరిగినట్టు ఇక్కడ కూడా ఓట్ల తొలగింపు కార్యక్రమం పేరుతో నిజమైన ఓటర్లను తొలగించకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు ఈ సవరణ ప్రక్రియ కార్యక్రమంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు.దీనికి వార్డ్ కో ఆర్డినేటర్లు,బూత్ లెవెల్ ఏజెంట్లు ఓటర్లకి అవగాహన కల్పించాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలు కళ్ళ ముందు కనిపిస్తుంటే,గ్యారంటీల్లో ఒక్కటైన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశానికి స్వయంగా కౌశిక్ రెడ్డి వెళ్ళి రిబ్బన్ కట్ చేస్తున్నాడని ఇది కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పనితీరు అని,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్నబియ్యం,ఉచిత బస్,రుణమాఫీ,రైతు భరోసా,రాజీవ్ ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,మహిళా సాధికారతకు భరోసా ఇస్తూ వారికి వడ్డీలేని రుణాలు ఇచ్చామని,అంతే కాకుండా వైద్య విషయంలో ముందుండాలని ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కోసం 30 లక్షలు,డయాలసిస్ సెంటర్ లు మంజూరు చేయించామని,ఇల్లందుకుంట లో నూతన రెవెన్యూ భవనం మంజూరు చేయించామని అన్నారు.2న్నర ఏండ్లు ఎమ్మెల్సీ,విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నా కూడా ఇవి ఎందుకు చేయలేదని అన్నారు.ఇప్పుడిస్తున్న కళ్యాణ లక్ష్మీ,సీఎంఆర్ఎఫ్ చెక్కులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నవే అని అన్నారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,సర్ హుజురాబాద్ కో ఆర్డినేటర్,పట్టణ,మండల అధ్యక్షులు,వార్డ్ కో ఆర్డినేటర్లు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






**రొడ్డ శ్రీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు**



**జక్కని రాజుకు జన్మదిన శుభాకాంక్షలు**



**సందీప్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు**

# బిగ్ బాస్ షో ను తలపిస్తోన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు.




వీబీజీ రామ్ జీ పథకం ద్వారా పేదలకు ఎంతగానో మేలు జరగడంతోపాటు గ్రామాల్లో ఆస్తుల సృష్టి జరగబోతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తే కేంద్రానికి మంచి పేరుస్తుందని అక్కసుతోనే సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దుర్మార్గమన్నారు. ఈ స్కీం అమలు రాష్ట్రానికి భారం అన్పిస్తే ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లాలే తప్ప కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులు, టీచర్లకు బ్రేక్ ఫాస్ట్, పాలు, లంచ్ సౌకర్యం కల్పించడాన్ని కేంద్ర మంత్రి స్వాగతించారు. ఒకవైపు బ్రేక్ పాస్ట్ సౌకర్యం కల్పిస్తూనే మరోవైపు రాష్ట్రంలో ఏకంగా 10 వేల స్కూళ్లను మూసివేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడమేంటని ప్రశ్నించారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాఠశాలలను మూసివేయడం దుర్మార్గమన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విషయంలో బాధ్యులపై ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం వెనుక కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మ్యాచ్ పిక్సింగ్ జరగడమే కారణమన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎదుగుతోందని, చాపకింద నీరుగా బలపడుతుండటంతో ఓర్వలేకి కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతలు కుమ్మక్కై బిగ్ బాస్ షోను తలపించేలా డ్రామాలాడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఈ రెండు పార్టీలు అవినీతి పార్టీలేనని, అందుకే బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. అందుకే తెలంగాణ ప్రజలు ఆ రెండు పార్టీలను ఎలిమినేషన్ చేసి డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని చెప్పారు. ఈరోజు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ కేఏపీపీ చంద్ర(టింకు)తో కలిసి కరీంనగర్ లోని 37వ డివిజన్ లో రూ.77 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. షాషామహల్ ప్రాంతంలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే..

కరీంనగర్ లోనా 37వ డివిజన్ లో రూ.77 లక్షల మన్సిపల్ సాధారణ నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. 7వ డివిజన్ లో బీజేపీ గెలవదని చాలా మంది చెప్పారు.. కానీ గెలిచి చూపించాం. చంద్రను ఆశీర్వించారు. ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం... సమస్యల్లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా. మరో వారం రోజుల్లో రూ.50 కోట్ల యూడీఎఫ్ నిధులతో కరీంనగర్ లో రోడ్ల నిర్మాణ పనులను కూడా ప్రారంభించబోతున్నాం. అట్లాగే మరో 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం ఇచ్చిన రూ.840 కోట్ల నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులను ప్రారంభించబోతున్నాం. మీకు తెలుసు. కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించిన 100 రోజుల్లోనే యూడీఎఫ్ నిధులను తీసుకొచ్చిన. గతంలో నిధుల్లేక ఇబ్బందులు పడేవాళ్లం.. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వలేని దుస్థితి. ఇయాళ గల్లా ఎగరేసుకుని అభివృద్ధి పనులు చేయించే సత్తా కార్పొరేటర్లకు వచ్చింది. కరీంనగర్ లో పార్కింగ్ సమస్య లేకుండా రూ.25 కోట్లతో శాశ్వత పరిష్కార పనులకు శ్రీకారం చుట్టినం. అట్లాగే అమృత్ నిధులతో కరీంనగర్ లో మంచి నీటి సమస్య లేకుండా చేస్తాం. రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో కరీంనగర్ ను అభివృద్ధి చేస్తున్నా. ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లు తీసుకొచ్చిన. రోడ్ల నిర్మాణం కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం. దసరా నాటికి కరీంనగర్ వరంగల్ హైవే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం. అతి త్వరలో కరీంనగర్ జగిత్యాల హైవే పనులను ప్రారంభిస్తాం. గన్నేరువరం ప్రజల చిరకాల వాంఛ అయిన గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణ పనులకు సైతం అతి త్వరలో శ్రీకారం చుట్టబోతున్నాం. రాబోయే రోజుల్లో కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా... అభివృద్ధి చేస్తా.

**పొన్నం వ్యాఖ్యలకు బండి కౌంటర్...**

యూసీఎఫ్ నిధులపై మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం. దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే యూసీఎఫ్ ఫండ్ ఇస్తే... కరీంనగర్ ఉందనే విషయం మర్చిపోతే ఎలా?. యూసీఎఫ్ స్కీం కేంద్రానిదే కదా. పొన్నంకు చిత్తశుద్ధి ఉంటే... కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వడం లేదు. నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నా.

**డంపింగ్ యార్డు వద్ద ఇకపై చెత్తను నిల్వ లేకుండా చేస్తాం**

కరీంనగర్ లో డంపింగ్ యార్డ్ ఇబ్బందులను తొలగించబోతున్నాం. డంపింగ్ యార్డ్ వద్ద చెత్త నిల్వ లేకుండా చేయబోతున్నాం. హుజూరాబాద్ లోనూ డంపింగ్ యార్డును బీజేపీ వ్యతిరేకిస్తున్నాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా దూరంగా డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

**బిగ్ బాస్ షో ను తలపిస్తోన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు...**

కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు బిగ్ బాస్ షోను తలపిస్తోంది. వాళ్ల నాటకాలను చూసి జనం నవ్వుకుంటున్నారు. మీడియా కవరేజీ కోసం రెండు పార్టీలు పడుతున్న తంటాలను చూసి జనం నవ్వుకుంటున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే. ఆ రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు ఎలిమినేషన్ చేయబోతున్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని జనం కోరుకుంటున్నారు. బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని రేవంత్ రెడ్డి పదేపదే చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? బీఆర్ఎస్ పాలనలో ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని కూడా సీఎం రేవంత్ రెడ్డి పదేపదే చెబుతున్నారు. భార్యాభర్తల ఫోన్లను కూడా వింటూ నీచానికి పాల్పడుతున్నారని అంటున్నారు. అయినా బాధ్యులపై ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదు? గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ప్రత్యర్థులను వేధించడానికి వాళ్ల ఫోన్ నెంబర్లను కూడా ట్యాపింగ్ చేయించారు. అయినా ఈ కేసు విచారణను ఎప్పుడు పూర్తి చేస్తారు? బాద్యులను ఎప్పుడు అరెస్ట్ చేస్తారు?. ఫోన్ ట్యాపింగ్ కేసు జాప్యం వెనుక కారణాలేమిటి?

**బీజేపీ ఎదుగుతోందనే భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ మ్యాచ్ ఫిక్సింగ్**

తెలంగాణలో బీజేపీ బలోపేతం అవుతుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయి. బీజేపీని అడ్డుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని డ్రామాలాడుతున్నాయి. బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కు ఏ ఉప ఎన్నికల్లోనూ, మున్సిపల్ ఎన్నికల్లోనూ డిపాజిట్లు రాలేదు. ప్రజల ఆశీర్వాదంతోనే బీజేపీ అధికారంలోకి వస్తుంది.

వీబీజీ రామ్ జీ తో కేంద్రానికి పేరుస్తుందని కాంగ్రెస్ కు అక్కసు.వీబీజీ రామ్ జీపై కోర్టులో కేసు వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం దుర్మార్గం. ఈ స్కీం అమలైతే కేంద్రానికి పేరొస్తుందనే భయంతోనే అడ్డుకోవాలని చూస్తున్నారు. ఉపాధి హామీ కోసం దేశవ్యాప్తంగా రూ.8 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం. తెలంగాణలోనూ రూ.39 వేల కోట్లు ఖర్చు చేశాం. ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా ఆస్తుల సృష్టి సరిగా జరడం లేదు. వీబీజీ రామ్ జీ స్కీం ద్వారా ఆస్తులను సృష్టించబోతున్నాం. కూలీలకు కచ్చితంగా 125 రోజులు పని కల్పించబోతున్నాం. ఒకవేళ పని కల్పించకపోతే 15 రోజుల్లోనే వేతనం అందించాలని రూల్స్ లో చేర్చాం. ఇంత మంచి స్కీంను విమర్శించడం బాధాకరం. ఈ స్కీంతో రాష్ట్రంపై భారం పడుతుందని భావిస్తే ప్రధానిని కలిసి మాట్లాడాలి కదా?.

**పిల్లలకు బ్రేక్ ఫాస్ట్, 10 వేల స్కూళ్ల మూసివేత యోచన దుర్మార్గం**

రాష్ట్రంలో ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులు, టీచర్లకు బ్రేక్ ఫాస్ట్, పాలు, లంచ్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ సరే... 10 వేల స్కూళ్లను మూసివేయాలనుకోవడం దారుణం. పాఠశాలలు, కాలేజీల్లో బ్రేక్ ఫాస్ట్, పాలు, లంచ్ పెట్టడాన్ని స్వాగతిస్తున్నాం. కానీ రాష్ట్రంలో 10 వేల పాఠశాలలను మూసి వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుండటం మూర్ఖత్వం. తక్షణమే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి. స్కూళ్లలో చాక్ పీసులు కూడా లేవు. కనీస సౌకర్యాలు అందించి వాటిని బలోపేతం చేయాలి. తాగు, సాగునీటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.

**సింగరేణి బొగ్గు మాయంపై విచారణ చేసే దమ్ము లేదా?**

సింగరేణిలో బొగ్గు మాయంపై తక్షణమే విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాసినా ఇంతవరకు ఎందుకు విచారణ జరపడం లేదు? రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ములేదా? రాష్ట్రానికి చేతగాకపోతే కేంద్రాన్ని కోరితే విచారణ జరిపి దోషుల సంగతి చూసేందుకు మేం సిద్ధం.

# దూదేకుల సంఘానికి నూతన కమిటీ ఎన్నిక




కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం బూరుగుపల్లి, లింగంపల్లి గ్రామాలకు చెందిన దూదేకుల కుల సంఘం సభ్యులు గంగాధర మండలంలో సమావేశమై నూతన సంఘ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఎండీ చాంద్ పాషా, ఉపాధ్యక్షుడిగా ఎండీ షాదుల్ల, ఖజాంచీగా ఎండీ సోహెల్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ హామీద్, ప్రచార కార్యదర్శిగా ఎండీ షదిన్దిన్‌ను ఎన్నుకున్నారు. సలహాదారులుగా ఎండీ అబ్బాస్, ఎండీ షారుక్, ఎండీ అజీజ్, ఎండీ అజీమ్, ఎండీ మక్బుల్‌ను నియమించారు. సంఘ సభ్యుల ఐక్యత, సంక్షేమం కోసం సమిష్టిగా కృషి చేయాలని సమావేశంలో నిర్ణయించారు.



మల్లేశంకు జన్మదిన శుభాకాంక్షలు






సురేష్ కు జన్మదిన శుభాకాంక్షలు

# ప్రపంచ శాంతి సాధనలో సహకార సంఘాలు

## (జూలై 04న "అంతర్జాతీయ సహకార దినోత్సవం" సందర్భంగా)

**ఆచార్య : బుర్ర మధుసూధన్ రెడ్డి**

"అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని" 1923 నుండి ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ కోఆపరేటివ్ మూవ్‌మెంట్ చొరవతో జరుగుతూ వస్తోంది. ఐక్యరాజ్యసమితి (ఖచీూ) కూడా 1995 నుండి దీనిని పాటిస్తోంది. ఇది జూలై నెల మొదటి శనివారం, అనగా 04 జూలై 2026న నిర్వహించబడుతుంది. 2026లో, అంతర్జాతీయ సహకార దినోత్సవం 104వ వేడుకగా, 32వ ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార దినోత్సవంగా నిలిచింది. సుస్థిర అభివృద్ధికి సహకార సంఘాలు అందించే తోడ్పాటుపై అవగాహన పెంచడానికి మరియు ఐక్యరాజ్యసమితికి, అంతర్జాతీయ సహకార ఉద్యమానికి మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలు, ప్రభుత్వాలు, భాగస్వాములు మరియు వాటాదారులను ఒకచోట చేర్చడమే ఈ దినోత్సవం యొక్క లక్ష్యం. సహకార సంఘాలు సంఘర్షణలు లేకపోవడానికి మాత్రమే కాకుండా, సానుకూల శాంతికి అవసరమైన పునాదులైన న్యాయం, సమ్మిళితత్వం మరియు విశ్వాసం ఉండటానికి కూడా దీర్ఘకాలంగా తోడ్పాటు అందిస్తున్నాయి. ప్రపంచ సహకార ఉద్యమం అధికారికంగా 1844లో ఇంగ్లాండ్‌లో ప్రారంభమైంది.

**అంతర్జాతీయ సహకార దినోత్సవం-2026 యొక్క ఇతివృత్తం:**

ప్రపంచవ్యాప్తంగా సామాజిక న్యాయం, సమ్మిళితత్వం మరియు సంఘీభావాన్ని పెంపొందించడంలో సహకార సంస్థల కీలక పాత్రను హైలైట్ చేస్తూ, ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ సహకార దినోత్సవం-2026 యొక్క ఇతివృత్తాన్ని "శాంతియుత ప్రపంచం కోసం సహకార సంస్థలు"గా అధికారికంగా ప్రకటించారు. ప్రజాస్వామ్య భాగస్వామ్యం, ఆర్థిక సమ్మిళితత్వం, సామాజిక స్థితిస్థాపకత మరియు సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా శాంతియుత సమాజాల నిర్మాణానికి సహకార సంస్థలు ఎలా దోహదపడతాయో కూడా ఈ ఇతివృత్తం నొక్కి చెబుతుంది. సహకార సంస్థలు సమాజంలోని అన్ని వర్గాల వ్యక్తులను ఆర్థిక మరియు సామాజిక జీవితంలో పాల్గొనేలా చేస్తూ, అసమానతలను తగ్గించడానికి మరియు సమైక్యతను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. శాశ్వత శాంతి అనేది సామాజిక న్యాయంపై ఆధారపడి ఉండాలనే చిరకాల సూత్రంతో కూడా ఈ ఇతివృత్తం బలంగా ప్రతిధ్వనిస్తుంది. రోజురోజుకు విచ్ఛిన్నమవుతున్న ప్రపంచంలో, సహకార సంస్థలు వారధులుగా పనిచేస్తూ, సమాజాలను ఏకతాటిపైకి తీసుకురావడం, సంభాషణలను ప్రోత్సహించడం, మరియు పునరుద్ధరణ, స్థితిస్థాపకతను బలోపేతం చేయడంలో వాటి పాత్రను ఈ ఇతివృత్తం నొక్కి చెబుతుంది.




**భారతదేశంలో సహకార ఉద్యమం:**

"సర్ ఫ్రెడరిక్ నికల్సన్"ను భారతదేశంలో సహకార ఉద్యమ మార్గదర్శకుడిగా మరియు "సహకార ఉద్యమ పితామహుడిగా" గుర్తిస్తారు. అయితే, ఈ బిరుదును రావు బహదూర్, ఎస్.ఎస్. తల్మాకి మరియు వైకుంఠభాయ్ ఎల్. మెహతా వంటి భారతీయ సంఘ సంస్కర్తలు కూడా తరచుగా పంచుకుంటారు. భారతదేశంలోని సహకార ఉద్యమం అనేది అట్టడుగు వర్గాల ప్రజలకు సాధికారత కల్పించే ఒక శతాబ్దపు పురాతన సామాజిక-ఆర్థిక వ్యవస్థ. పరస్పర సహాయం మరియు సభ్యుల యాజమాన్యం అనే స్ఫూర్తితో పనిచేస్తూ, ఇది వ్యవసాయం, దాయి మరియు గృహనిర్మాణం వంటి కీలక రంగాలను ముందుకు నడిపిస్తుంది. ప్రభుత్వం ప్రత్యేక సహకార మంత్రిత్వ శాఖ ద్వారా ఈ ప్రయత్నాలను పర్యవేక్షిస్తూ, ఆధునీకరిస్తుంది. గ్రామీణ దుస్థితి మరియు వడ్డీ వ్యాపారుల దోపిడీ నుండి పుట్టిన ఈ ఉద్యమాన్ని బ్రిటిష్ ప్రభుత్వం "సహకార పరపతి సంఘాల చట్టం, 1904" ద్వారా సంస్థాగతం చేసింది. స్వాతంత్ర్యానంతర కాలంలో, ప్రజాస్వామ్య ప్రణాళిక మరియు గ్రామీణాభివృద్ధికి ఒక సాధనంగా సహకార సంఘాలను పంచవర్ష ప్రణాళికలలో విలీనం చేశారు. ఆర్థిక చేరిక, సమ్మిళిత వృద్ధి మరియు సుస్థిర జీవనోపాధి అనేవి భారతీయ సహకార ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యాలు. భారత సహకార వ్యవస్థ ప్రధానంగా భౌగోళికంగా మరియు పరిధిని బట్టి రుణ సహకార సంఘాలు, రుణేతర సహకార సంఘాలు మరియు బహుళ రాష్ట్ర సహకార సంఘాలుగా విభజించబడింది. భారతదేశంలోని అగ్రగామి మూడు సహకార సంఘాలు అముల్, ఇఫ్కో మరియు క్రిబ్కో. భారతదేశంలోని ఇతర ప్రముఖ సహకార సంఘాలు కెసిఎమ్ఎమ్ఎఫ్, యుఎల్‌సిసిఎస్, కెఎమ్ఎఫ్, ఓఎమ్ఎఫ్ఇడి, సరస్వతి కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, బియుసిసిఎస్ మరియు నాఫెడ్. తెలంగాణ గ్రామీణ, వ్యవసాయ మరియు సామాజిక-ఆర్థిక అభివృద్ధికి, అలాగే రుణం, మార్కెటింగ్ మరియు సంక్షేమం వంటి వివిధ రంగాలలో దాని నిర్మాణాత్మక అభివృద్ధికి సహకార రంగం చాలా కీలకమైనది. ఈ ఉద్యమానికి టిఎస్‌సిఎబి (ఖాజాూదీ) నాయకత్వం వహిస్తోంది. ముఖ్యమైన సహకార ప్రభుత్వ రంగ సంస్థలు (పిఎస్ఎసిఎస్), డిసిసిబిలు, టిఎస్‌డిడిసిఎఫ్, సహకార గృహ నిర్మాణ సంఘాలు, వినియోగదారు ఒ సూపర్‌మార్కెట్ సహకార సంఘాలు, టిఎస్‌సిఒ, టిజిడబ్ల్యుసిడిసి మరియు టిటిసిఎస్.

"అంతర్జాతీయ సహకార సంవత్సరం-2025" తర్వాత వస్తున్న అంతర్జాతీయ సహకార దినోత్సవం-2026, సమ్మిళిత అభివృద్ధికి, శాంతికి చోదకాలుగా సహకార సంస్థల పాత్రను బలోపేతం చేయడానికి, మరియు ప్రపంచవ్యాప్తంగా మరింత న్యాయమైన, సుస్థిరమైన సమాజాల దిశగా కార్యాచరణను సమీకరించడానికి ఒక ముఖ్యమైన అవకాశాన్ని అందిస్తుంది. సహకార సంస్థలు అనేవి సంఘీభావం, భాగస్వామ్యం మరియు సుస్థిర అభివృద్ధిలో పాతుకుపోయిన ప్రజాస్వామ్య యాజమాన్య నమూనాలు. ప్రజలు స్వేచ్ఛగా, సంఘీభావంతో ఏకమై, తాము ప్రజాస్వామ్యబద్ధంగా సొంతం చేసుకుని, పరిపాలించే సంస్థల ద్వారా తమ ఉమ్మడి అవసరాలను తీర్చుకోగలరనే ఒక సరళమైన కానీ శక్తివంతమైన ఆలోచనపై ఇవి ఆధారపడి ఉన్నాయి.

# ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి



**జనసైన్యం సిటి**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి ఉన్న వజ్రాయుధమని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు.

శుక్రవారం బెజ్జంకి మండలం గుగ్గిళ్ళ గ్రామంలో నిర్వహించిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ఓటరు నమోదు కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, కొత్తగా ఓటు హక్కు పొందిన యువతీయువకులు, ఇళ్లు మారిన వారు, ఇంకా ఓటరు జాబితాలో పేరు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకొని పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. బూత్ స్థాయి అధికారులు, కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

**బీజేపీ కుట్రలను భగ్నం చేయాలి : కవ్వంపల్లి**

మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఓట్ల తొలగింపుతో అధికారంలోకి ఉద్దేశంతో కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. తమకు వ్యతిరేకవర్గానికి చెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలన్నదే కుట్రలో భాగమని ఆయన పేర్కొన్నారు. బీజేపీయేతర రాష్ట్రాల్లో అధికారాన్ని పగ్గాలు చేపట్టాలనే ఉద్దేశంతోనే సర్ ప్రక్రియను చేపట్టిందని ఆయన ఆరోపించారు. అర్హులవారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగింపునకు గురికాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి ఎంపీడీవో కె.ప్రవీణ్, తహశీల్దార్ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చెట్టి రాజు, జిల్లా కార్యదర్శి అక్కరవేణి పోచయ్య ముదిరాజ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, పార్టీ గుగ్గిళ్ల గ్రామశాఖ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు బైర సంతోష్, చెప్యాల శ్రీనివాస్ గౌడ్,చెన్నారెడ్డి, రావుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ షేర్ అలిబాబా 63వ ఉర్సు ఉత్సవాలు



**జనసైన్యం సిటి**

అలుగునూర్ పరిధిలోని కరీంనగర్ శివారు కేబుల్ బ్రిడ్జి పక్కనే గల హజరత్ షేర్ అలీ బాబా రహ్మాతుల్లా అలైహి 63వ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నగరంలో షాసాహబ్ మొహాళ్ల నుండి స్థానిక ముస్లింలు, దర్గాహ్ వ్యవస్థాపకురాలు దివంగత హజ్రత్ హాజీరాబి, కుమారుడు హసన్ వారసుడైన అబ్దుల్ వసీం బారీ, ఫైజ్ ఖాన్ ఆధ్వర్యంలో ర్యాలీగా సందల్ గ్రంథ లేపనంతో పాటు ప్రత్యేక చాదర్ ను తీసుకెళ్లి హజ్రత్ షేర్ అలిబాబా రహ్మాతుల్లా అలైహి సమాధికి సందల్ పూసి, చాదర్ సమర్పించారు. అనంతరం కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం దర్గాను సందర్శించారు. సీపీ తో పాటు ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలాన అలీముద్దీన్ నిజామి, జామ మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ రియజోద్దీన్ ఖాద్రి, మౌలాన ఖయుమ్ జియాయి, సర్వే డిపార్ట్మెంట్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ మొయిజ్, ఫహీం, వాజిద్, యూసుఫ్, ఉమర్, అమాన్, జమాల్, అర్మాన్, ఉస్మాన్, అలీం, ఫైజ్ లు దుఆ చేశారు. సయ్యద్ జకీయుద్దీన్ నదీమ్, సయ్యద్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో బిర్యానీతో 2000 మంది ఉర్సుకు వచ్చిన ప్రజలకు అన్నదానం చేశారు. కరీంనగర్, మానకొండూర్, నుస్తులపూర్, ఎల్ఎండి కాలనీ, చింతకుంట ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు దర్గాహ్ ఉర్సు ఉత్సవాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలం కు, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు తిమ్మాపూర్ సిఐ బొల్లం రమేశ్ కు, తిమ్మాపూర్ ఎస్సై అన్వర్ లకు దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. తిమ్మాపూర్ పోలీసులు, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

## గుమ్లాపూర్ లో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ




కరీంనగర్ జిల్లా మాజీ "గ్రంధాల సంస్థ చైర్మన్ శ్రీ ఏనుగు రవీందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, రవీందర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరాశీ ,గుమ్లాపూర్ ప్రభుత్వ. ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు "నోటుబుక్ మరియు పెన్నులు పంపిణీ చేస్తున్నారు..గుమ్లాపూర్ "భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు " బీసావేణి రాజశేఖర్ గౌడ్, గడుగు రాజేశం ముదిరాజ్, మాదిరే రాజమౌలి కాషావేణి మల్లేశం యాదవ్,, చిర్ర రమేష్, జోగినాపెల్లి శ్రీకాంత్ రావు, సందవేణి తిరుపతి, గుంట్ల శేఖర్, పెరుమాండ్ల శ్రీనివాస్ గౌడ్, మెండే కొమురయ్య, మండల శ్రీనివాస్,.పాల్గొన్నారు..

# అమెరికా 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఆచార్య: బుర్ర మధుసూదన్ రెడ్డి**

**(04 జూలై "అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం" సందర్భంగా)**



ఇంగ్లాండ్ పాలనలో ఉన్న అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజలు చేపట్టిన అమెరికన్ విప్లవ పోరాటం ఫలితంగా 04 జూలై 1776న స్వాతంత్ర్య పొంది స్వేచ్ఛ వాయువులు పీల్చుకోవడం జరిగింది. ఈ మహాఘట్టాన్ని పురస్కరించుకొని 04/05 జూలై రోజున అమెరికాలోని 50 రాష్ట్రాలు సెలవు దినాన్ని పాటిస్తూ, 1812లో జరిగిన యుద్ధం అనంతరం "యూఎస్ ఇండిపెండెన్స్ డే" లేదా "అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం" ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. 1870 తర్వాత స్వాతంత్ర్య దినోత్సవం రోజున వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించబడింది. ఈ ఉత్సవాల్లో భాగంగా కవాతులు, వినోద కార్యక్రమాలు, సభలు, సమావేశాలు, క్రీడలు, కుటుంబ కలయికలు, బాణాసంచా వెలుగులు, విహార యాత్రలు లాంటి వేడుకల్లో ప్రతి ఒక్కరు పాల్గొంటారు. 1776కు పూర్వం అమెరికాకు చెందిన 13 కాలనీలు బ్రిటీష్‌కు చెందిన కింగ్ జార్జ్-3 చక్రవర్తి పాలనలో ఉండేవి. అమెరికన్ల స్వాతంత్ర్య పోరాట ఫలితంగా 02 జూలై 1776న స్వాతంత్ర్య ప్రకటన చేసినప్పటికీ 04 జూలైన మాత్రమే సంతకాలు చేయడంతో అదే రోజున అమెరికన్లు తమ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

### యూఎస్ జాతి పిత 'జార్జ్ వాషింగ్టన్":

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ చక్రవర్తి పాలనలో అమెరికన్లు దుర్భరమైన బానిస బతుకులు గడపడంతో జార్జ్ వాషింగ్టన్ నేతృత్వంలో పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు జరగాలని చరిత్ర స్పష్టం చేస్తున్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అమెరికన్లు తమదైన రాజ్యాంగంతో తొలి అధ్యక్షుడిగా 1789 - 97 మధ్య జార్జ్ వాషింగ్టన్ ఎంపిక కావడం, పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడంతో జార్జ్ వాషింగ్టన్‌ను "అమెరికా సంయుక్త రాష్ట్రాల జాతి పిత (ఫాదర్ ఆఫ్ యూఎస్)"గా గౌరవం ఇవ్వడం జరిగింది. తనకంటూ ఒక రాజ్యాంగం లేకుండానే 1776 నుంచి 1789 వరకు ఎనిమిది మంది అధ్యక్షులుగా సేవలు అందించినప్పటికీ 1987లో ఏర్పడిన అమెరికా రాజ్యాంగ రచన కమిటీకి జార్జ్ వాషింగ్టన్ చైర్మన్‌గా వ్యవహరించి ప్రధాన భూమిక నిర్వహించారు. స్వాతంత్ర్యం పొందిన అమెరికాకు 48వ అధ్యక్షుడిగా నేడు డొనాల్డ్ ట్రంప్ వివాదాస్పద రీతుల్లో విదేశాంగ విధాన నిర్ణయాలు తీసుకోవడంతో పాటు అనవసర యుద్ధాలకు కాలుదువ్వుతూ అభాసుపాలు కావడం చూస్తున్నాం. జార్జ్ వాషింగ్టన్ ప్రభుత్వం 1792లో వైట్ హౌజ్ నిర్మాణం ప్రారంభించగా 1800లో జాన్ ఆడమ్స్ అధ్యక్షుడి కాలంలో పూర్తి కావడం, పాలనకు అందుబాటులోకి రావడం జరిగింది.

నేడు 250వ స్వాతంత్ర్య దినోత్సవాలు జరుపుకుంటున్న అమెరికన్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేద్దాం.



# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త




బ్యాడ్మింటన్ .
టేబుల్ టెన్నిస్ .చెస్
.క్యారం బోర్డు రంగంలో
ఆసక్తిగలవారికి గంటకు
300 రూపాయల చొప్పున
కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్
టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు
ఇవ్వబడును. ముందస్తు బుకింగ్
చేసుకున్న వారికి ఇవ్వబడును
బుకింగ్ చేసుకోవాల్సిన
ఫోన్ నెంబర్
9246966660



## ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి
రాత్రి 10 గంటల వరకు






మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు

ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం



## సంపత్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు



## శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు



## ప్రణయ్ కి జన్మదిన శుభాకాంక్షలు

# గల్లా ఎగరేసుకుని అభివృద్ధి పనులు చేయించే సత్తా కార్పొరేటర్లకు వచ్చింది.




జనసైన్యం సిటి

కరీంనగర్ లోని 37వ డివిజన్ లో రూ.77 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు... హైలైట్స్..

మరో వారం రోజుల్లో రూ.50 కోట్ల యూడీఎఫ్ నిధులతో కరీంనగర్ లో రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నాం మరో 3 నెలల్లో అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) స్కీం కింద కేంద్రం ఇచ్చిన రూ.840 కోట్ల నిధులతో కరీంనగర్ ను సుందరంగా తీర్చిదిద్దే పనులను ప్రారంభించబోతున్నాం.

కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అందించిన 100 రోజుల్లోనే యూడీఎఫ్ నిధులను తీసుకొచ్చిన గతంలో నిధుల్లేక ఇబ్బందులు పడేవాళ్లం.. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వలేని దుస్థితి.ఇయాళ గల్లా ఎగరేసుకుని అభివృద్ధి పనులు చేయించే సత్తా కార్పొరేటర్లకు వచ్చింది.కరీంనగర్ లో పార్కింగ్ సమస్య లేకుండా రూ.25 కోట్లతో శాశ్వత పరిష్కార పనులకు శ్రీకారం చుట్టినం.అమ్రుత్ నిధులతో కరీంనగర్ లో మంచి నీటి సమస్య లేకుండా చేస్తాం.రాజకీయాలకు అతీతంగా అందరి సహకారంతో కరీంనగర్ ను అభివృద్ధి చేస్తున్నా.ఎంపీగా ఎన్నికైనప్పటి నుండి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్లు తీసుకొచ్చిన రోడ్ల నిర్మాణం కోసమే రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నం

దసరా నాటికి కరీంనగర్ వరంగల్ హైవే రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం

అతి త్వరలో కరీంనగర్ జగిత్యాల హైవే పనులను ప్రారంభిస్తాం.గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణ పనులకు సైతం అతి త్వరలో శ్రీకారం చుట్టబోతున్నాం.రాబోయే రోజుల్లో కేంద్రం నుండి పెద్ద ఎత్తున నిధులు తీసుకొస్తా... అభివృద్ధి చేస్తా.

37వ డివిజన్ లో బీజేపీ గెలవదని చెప్పారు.. కానీ గెలిచి చూపించాం.ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం... సమస్యల్లేని డివిజన్ గా తీర్చిదిద్దుతా.కాంగ్రెస్, బీఆర్ఎస్ డ్రామాలు బిగ్ బాస్ షోను తలపిస్తోంది.వాళ్ల నాటకాలను చూసి జనం నవ్వుకుంటున్నారు.మీడియా కవరేజీ కోసం రెండు పార్టీలు పడుతున్న తంటాలను చూసి జనం నవ్వుకుంటున్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ అవినీతి పార్టీలే ఆ రెండు పార్టీలను తెలంగాణ ప్రజలు ఎలిమినేషన్ చేయబోతున్నారు.తెలంగాణలోనూ డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని జనం కోరుకుంటున్నారు.బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని రేవంత్ రెడ్డి పదేపదే చెప్పారు

ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని పదేపదే చెప్పారు.అయినా ఇంతవరకు చర్యలు ఎందుకు తీసుకోలేదు?గత ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ ప్రత్యర్థులను వేధించడానికి వాళ్ల ఫోన్ నెంబర్లను కూడా ట్యాపింగ్ చేయించారు.అయినా ఈ కేసు విచారణను ఎప్పుడు పూర్తి చేస్తారు? బాద్యులను ఎప్పుడు అరెస్ట్ చేస్తారు?ఫోన్ ట్యాపింగ్ కేసు జాప్యం వెనుక కారణాలేమిటి?తెలంగాణలో బీజేపీ బలోపేతం అవుతుందని కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయి.బీజేపీని అడ్డుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని డ్రామాలాడుతున్నాయి.బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ కు ఏ ఉప ఎన్నికల్లోనూ, మున్సిపల్ ఎన్నికల్లోనూ డిపాజిట్లు రాలేదు...ప్రజల ఆశీర్వాదంతోనే బీజేపీ అధికారంలోకి వస్తుంది.యూసీఎఫ్ నిధులపై మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం.దేశవ్యాప్తంగా 17 ప్రాజెక్టులకు మాత్రమే యూసీఎఫ్ ఫండ్ ఇస్తే... కరీంనగర్ ఉందనే విషయం మర్చిపోతే ఎలా?యూసీఎఫ్ స్కీం కేంద్రానిదే కదా.చిత్తశుద్ధి ఉంటే... కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులెందుకు ఇవ్వడం లేదు.

వీబీజీ రామ్ జీపై కోర్టులో కేసు వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం దుర్మార్గం.ఈ స్కీం అమలైతే కేంద్రానికి పేరొస్తుందనే భయంతోనే అడ్డుకోవాలని చూస్తున్నారు.ఉపాధి హామీ కోసం దేశవ్యాప్తంగా రూ.8 లక్షల కోట్లకుపైగా ఖర్చు చేశాం.

తెలంగాణలోనూ రూ.39 వేల కోట్లు ఖర్చు చేశాం.ఇప్పటి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా ఆస్తుల సృష్టి సరిగా జరడం లేదు.వీబీజీ రామ్ జీ స్కీం ద్వారా ఆస్తులను స్రుష్టించబోతున్నాం.కూలీలకు కచ్చితంగా 125 రోజులు పని కల్పించబోతున్నాం.ఒకవేళ పని కల్పించకపోతే 15 రోజుల్లోనే వేతనం అందించాలని రూల్స్ లో చేర్చాం.ఇంత మంచి స్కీంను విమర్శించడం బాధాకరం.ఈ స్కీంతో రాష్ట్రంపై భారం పడుతుందని భావిస్తే ప్రధానిని కలిసి మాట్లాడాలి కదా?పాఠశాలలు, కాలేజీల్లో బ్రేక్ ఫాస్ట్, పాలు, లంచ్ పెట్టడాన్ని స్వాగతిస్తున్నాం.కానీ రాష్ట్రంలో 10 వేల పాఠశాలలను మూసి వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుండటం మూర్ఖత్వం.తక్షణమే ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలి.స్కూళ్లలో చాక్ పీసులు కూడా లేవు. కనీస సౌకర్యాలు అందించి వాటిని బలోపేతం చేయాలి .తాగు, సాగునీటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ద్రుష్టి సారించాలి కరీంనగర్ లో డంపింగ్ యార్డ్ ఇబ్బందులను తొలగించబోతున్నాం.డంపింగ్ యార్డ్ వద్ద చెత్త నిల్వ లేకుండా చేయబోతున్నాం.హుజూరాబాద్ లోనూ డంపింగ్ యార్డును బీజేపీ వ్యతిరేకిస్తున్నాం.సింగరేణిలో బొగ్గు మాయంపై తక్షణమే విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.రాష్ట్రానికి చేతగాకపోతే కేంద్రాన్ని కోరితే విచారణ జరిపి దోషుల సంగతి చూసేందుకు మేం సిద్ధం.

# మహిళా సాధికారతే మోదీ లక్ష్యం



జనసైన్యం సిటి

మహిళా సాధికారతే మోదీ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు మోదీ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. మోదీ స్పూర్తితోనే తాను సైతం ఆటోలు, కుట్టు మిషన్లను పంపిణీ చేస్తూ మహిళలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అతి త్వరలోనే చట్ట సభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో పార్లమెంట్, అసెంబ్లీలలో సైతం నూటికి 33 శాతం మంది మహిళా ప్రజా ప్రతినిధులు రాబోతున్నారని చెప్పారు. కరీంనగర్ లోని ఎల్ఎండీ కాలనీలోని మహిళా శిశు వికాస కేంద్రానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ విచ్చేశారు. మహిళా శిశు వికాస కేంద్రం నిర్వాహకురాలు సుధ విజర్ఘుప్తి మేరకు సీఎస్సార్ నిధులతో కొనుగోలు చేసిన కుట్టు మిషన్లను మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మహిళా ఆర్థికాభివృద్ధి సంఘం ఛైర్మన్ శోభారాణి, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవో సహా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ మహిళాభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు బండి సంజయ్ చేస్తున్న సేవలను కొనియాడారు. గతంలోనూ ఆటోలను పంపిణీ చేశారని, ఇప్పుడు కుట్టు మిషన్లను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే... మహిళలకు సీఎస్సార్ నిధులతో కుట్టు మిషన్ల పంపిణీ చేయడం చాలా సంతోసంగా ఉంది. గతంలోనూ ఆటోలను అందించిన. దాదాపు వెయ్యి కుట్టు మిషన్లను అందించిన. ట్రాలీ ఆటోలను కూడా అందించిన. వాటిని మహిళలు విజయవంతంగా నడుపుతున్నారు. కుట్టు మిషన్లను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నా.

నిజానికి ఇల్లాలు లేనిదే ఇల్లు గడవదు. మహిళలు లేనిదే స్రుష్టే లేదు. కుటుంబాన్ని నడిపే శక్తి మహిళలదే. ఆదిపరాశక్తి మహిళ. మహిళలకు ఆర్థిక, రాజకీయ స్వతంత్ర్యం వచ్చినప్పుడే దేశం బాగుపడుతుంది. అందులో భాగంగా గతంలో ఎన్నడూ లేనంతగా మోదీ ప్రభుత్వదం అనేక పథకాలను ప్రవేశపెట్టారు. అందులో కొన్ని మాత్రమే మీ ముందుంచుతా.ఉజ్వల యోజన కింద దాదాపు 9 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి 11 కోట్ల మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించారు. దేశంలో 4 కోట్ల ఇండ్లను నిర్మించి మహిళల పేరిటే అందిస్తున్నారు. మరో 3 కోట్లను నిర్మిస్తున్నారు. ప్రధానమంత్రి మాత్రు వందన యోజన కింద గర్భిణీ మహిళలకు మొదటి బిడ్డకు 5 వేలు, రెండో బిడ్డ ఆడపిల్ల పుడితే 6 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నారు.మిషన్ శక్తి పథకం కింద 2021 నుండి 26 వరకు గత ఐదేళ్లలో దాదాపు 21 వేల కోట్ల రూపాయల బడ్జెట్ ను కేటాయించారు. ముద్రా యోజన కింద అందిస్తున్న మొత్తం 57 లక్షల కోట్ల రూపాయలను మంజూరు చేస్తే... అందులో దాదాపు 70 శాతం మంది మహిళలకే అందించారు.భేటీ బచావో, బేటీ పడావో కింద ఆడపిల్లల చదువు కోసం ఏటా వందల కోట్లు ఖర్చు చేస్తున్నారు. సుకన్య సమ్రుద్ధి యోజన కింద ప్రభుత్వ మద్దతుతో లక్షలాది ఖాతాలు తెరిచి పొదుపు పథకాన్ని అమలు చేస్తున్నారు. నమో డ్రోన్ దీదీ పథకం పేరుతో ఇప్పటి వరకు మహిళలకు 15 వేల డ్రోన్లను అందజేశారు. ఇవిగాకుండా జన్ ధన్ యోజన కింద మహిళల పేరుతో కోట్ల సంఖ్యలో బ్యాంకు ఖాతాలు తెరిచి సంక్షేమ పథకాల నగదును నేరుగా వారి ఖాతాలోనే జమ చేస్తున్నారు. గ్రామీణ మహిళలకు ఇంటింటికీ తాగునీటి కనెక్షన్లు (జ్ఞుశ్రీ జీవవఝుఅ వీఱంంఱశీఅ) అందించారు. మహిళల కోసం 181 హెల్ప్‌లైన్, వన్ స్టాప్ సెంటర్లతోపాటు మహిళల భద్రతకు ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేస్తున్నార నారీ శక్తి వందన్ అధినీయం కింద చట్ట సభలో 33 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని నిర్ణయించినం. అతి త్వరలోనే పార్లమెంట్ లో బిల్లును ఆమోదింపజేసి నూటికి 33 శాతం మంది మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టేలా చస్తాం.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

జన జీవన సమస్తం
ప్లాస్టిక్ పీడన మయం
సౌకర్యం పేరున
ప్లాస్టిక్ వినియోగం
జీవనశైలిలో భాగమైంది
కూరగాయలు పాలు
పెరుగు టిఫిన్ క్యారేజ్
వినియోగ వస్తువుల
వాడకంలో సింగిల్
యూజ్ ప్లాస్టిక్ కవర్లు
పెరిగి ప్రాణాంతక మైంది
ఒక్కసారి వాడి పారేసే
ప్లాస్టిక్ సంచి శతాబ్దాల
పాటు భూమికి మోయలేని
బరువు అవుతుంది
చెరువులు నదులను
ముంచేస్తుంది గాలిని
నీటిని విషం చేస్తోంది
సింగిల్ యూస్ ప్లాస్టిక్
చెబుదాం స్వస్తి అప్పుడేకదా
మన భూమికి అసలైన ఆస్తి
ప్లాస్టిక్ కాలుష్యం
మానవ మనుగడకు
ప్రమాదకర మైంది
ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి
ముప్పుగా మారాయి
ప్లాస్టిక్‌ను కాల్చడం
విషవాయువు పెరిగి
ఆహారం నీరు కలుషితమై
మనుషుల ఆరోగ్యందెబ్బతిని
భయంకర రోగాలు
ప్రభలు తున్నాయి వైద్య
ఖర్చులు పెరిగి ఆర్థిక పరిస్థితి దిగజారుతోంది
ప్రతి ఏటా నాల్గు వందల
మిలియన్ల ప్లాస్టిక్ ఉత్పత్తులు
నింగి నేల నీరు సముద్రాలను
ప్లాస్టిక్ తో నింపుతూ
కాలుష్య కాసారాలకు
ఆవాసాలుగా మారాయి
కర్బన ఉద్గారాలను శిలాజ
ఇంధనాలను తగ్గించాలి
నగరాల్లో అపార్ట్మెంట్ కల్చర్
తగ్గించాలి వికేంద్రీకృత
ఉత్పత్తులను ప్రోత్సాహించాలి
చేనేత రంగానికి చేయూత
ఇవ్వాలి సేంద్రీయ సేద్యం
మట్టి పాత్రల వాడకంపై
అవగాహన పర్యావరణ పై
చైతన్యం పెంచాలి
మానవ స్వార్థం పడగ విప్పింది
భూగోళం కాలుష్య మయమైంది
భూమాతను రక్షించుకోవాలి
కలుషిత కారకాలను నిషేధించాలి
ప్లాస్టిక్ కాలుష్యం మానవాళికి
భూగోళ ఆరోగ్యానికి చేసే హాని
మీద అవగాహన కల్పించడానికి
ఈ ఏడు ప్లాస్టిక్ బ్యాగ్ రహిత
దినోత్సవం (2026) థీమ్
ఒకేసారి ఉపయోగించే
ప్లాస్టిక్ ల నుండి విముక్తి
పొందడం స్థిరమైన భవిష్యత్తు
వైపు అడుగులు వేయడం
ఒక్కసారి మాత్రమే వాడి
పారేసే ప్లాస్టిక్ సంచులు
కవర్లపై ఆధారపడటాన్ని
పూర్తిగా తగ్గించడం
నిత్యజీవితంలో ప్లాస్టిక్ బదులుగా
పర్యావరణ అనుకూలమైన బట్ట
సంచులు జనుపనార సంచులు
మరియు కాగితం సంచులను
వాడేలాప్రజలను ప్రోత్సహించడం
భూమి సముద్రాలు మరియు
వన్యప్రాణులను ప్లాస్టిక్
కాలుష్యం నుండి కాపాడుకుంటూ
స్వచ్ఛమైన సమాజాన్ని నిర్మించడం.
ప్లాస్టిక్ వాడకం వద్దు
ప్రత్యామ్నాయాల ఉత్పత్తి
వినియోగమే ముద్దు
ప్లాస్టిక్ కాలుష్య రహిత ఉత్పత్తి
విధానాలే పాలకుల విధానం
కావాలి ప్లాస్టిక్ రహిత సమాజ
స్థాపనకు ప్రభుత్వాలు పౌర
సమాజం ఉద్యమించాలి
కనుమరుగవ్వాలి ప్లాటిక్ సంచి
కళకళలాడాలి జనుపనార సంచి
భూదేవిని రక్షించే మార్గంగా
బట్టసంచి కాగితపు సంచులు
కావాలి ప్రత్యామ్నాయం
మనచేతిలోఉండాలి జనుప సంచి
సంచి ప్లాస్టిక్ వాడితే పృథ్వికి చేటు
ప్రకృతికి జరుగును కోలుకోని వేటు
పారేసే ప్లాస్టిక్ తెచ్చును జబ్బు
జనుప సంచితో ప్రజారోగ్యం మెరుగు
రండికదలిరండి జనులారా
ప్లాస్టిక్ మహమ్మారిని తరమేద్దాం
చేపడుదాం జనుపనార సంచులు
పునరుత్పత్తి ఇంధన శక్తి వనరుల
వినియోగం పెరుగాలి
బయో ఎనర్జీ సూర్య రష్మి
పవన విద్యుత్ శిలాజ ఇంధన
వనరుల ఉపయోగం పెరగాలి
ప్రత్యామ్నాయ పునరుత్పాదక
వనరుల వినియోగం పెరుగాలి
కాలుష్య రహిత పరిశ్రమలు
బట్ట సంచులు జనపనార
సంచులు చేతబడదాం
సమాజానికి ప్లాస్టిక్ రహిత
సుస్థిర భవిష్యత్తును ఇద్దాం
ఈరోజేమనమంతా ప్రతిజ్ఞ చేద్దాం
పచ్చధనం ప్రకృతిని రాబోయే
తరానికి కానుకగా ఇద్దాం.



నేదునూరి కనకయ్య

# జె.ఎల్.ఎమ్‌లను సొంత జిల్లాలకు బదిలీ చేయండి



**జనసైన్యం సిటి**

2019 మరియు 2024 సంవత్సరాల్లో టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్ లో నియామకమైన జూనియర్ లైన్‌మెన్ (JLM), అసిస్టెంట్ లైన్‌మెన్ (A L M) లను వారి సొంత జిల్లాలకు బదిలీ కోసం కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రీజియన్ అధ్యక్షులు జి సురేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ...?2019వ సంవత్సరంలో TGNPDCL పరిధిలో సుమారు 2,500 మంది జూనియర్ లైన్‌మెన్లుగా ఎంపికయ్యారని, అయితే వారిలో అత్యధికులను సొంత జిల్లాలకు కాకుండా ఇతర జిల్లాల్లో విధులకు కేటాయించారని సుదీర్ఘ కాలంగా తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ఇతర జిల్లాల్లో విధులు నిర్వహించడం వల్ల ఉద్యోగులు అనేక వ్యక్తిగత, కుటుంబ సమస్యలను ఎదుర్కొంటున్నామని వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల ఆరోగ్య సమస్యలు చూసుకోవడం, పిల్లల సంరక్షణ మరియు కుటుంబ బాధ్యతలను సక్రమంగా నిర్వహించలేక ఉద్యోగులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు.ఈ సమస్యను గౌరవ TGNPDCL సి.ఎమ్.డి (C M D) దృష్టికి తీసుకువెళ్లి, ఇతర జిల్లాల్లో పనిచేస్తున్న జీవీ మరియు ూావీ ఉద్యోగులను వీలైనంత త్వరగా వారి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా కృషి చేయాలనిసంఘం ప్రతినిధులు కేంద్ర మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రెసిడెంట్ రాందాస్ నాయక్ రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్,రీజనల్ సెక్రెటరీ ఫకీర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# మౌనమవుతున్న మీడియా - క్షీణిస్తున్న ప్రజాస్వామ్యం



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్

ప్రజాస్వామ్యంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతో పాటు మీడియాను "నాలుగో స్థంభం"గా పేర్కొంటారు. ప్రభుత్వాలను ప్రశ్నించడం, అధికారాన్ని జవాబుదారీగా ఉంచడం, ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడం, బలహీన వర్గాల గొంతుకగా నిలవడం మీడియా ప్రధాన బాధ్యత. ఒక దేశంలో పత్రికా స్వేచ్ఛ ఎంత బలంగా ఉంటే, ఆ దేశ ప్రజాస్వామ్యం కూడా అంత బలంగా ఉంటుందని ప్రపంచవ్యాప్తంగా రాజకీయ శాస్త్రవేత్తలు, న్యాయ నిపుణులు, మీడియా పరిశోధకులు భావిస్తారు.




భారత రాజ్యాంగంలో "పత్రికా స్వేచ్ఛ" అనే పదాన్ని ప్రత్యేకంగా పేర్కొనలేదు. అయితే రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఎ) కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛలోనే పత్రికా స్వేచ్ఛ కూడా అంతర్భాగమని భారత సుప్రీంకోర్టు అనేక తీర్పుల్లో స్పష్టం చేసింది. అదే సమయంలో ఈ స్వేచ్ఛకు కూడా పరిమితులు ఉన్నాయని, దేశ భద్రత, ప్రజా శాంతి, పరువునష్టం, న్యాయస్థాన ధిక్కారం వంటి కారణాలపై చట్టబద్ధమైన ఆంక్షలు విధించవచ్చని రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(2) పేర్కొంటుంది. అంటే మీడియాకు సంపూర్ణ స్వేచ్ఛ లేదు; అదే విధంగా ప్రభుత్వానికి కూడా అపరిమిత నియంత్రణ హక్కు కూడా లేదు. ఈ రెండింటి మధ్య సమతుల్యతే ప్రజాస్వామ్యానికి ప్రాణం.

2014లో కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత మీడియా వ్యవస్థలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయని అనేక మీడియా అధ్యయనాలు పేర్కొన్నాయి. ఈ మార్పులను కొందరు "జవాబుదారీతనం పెరిగింది"గా అభివర్ణిస్తే, మరికొందరు "విమర్శనాత్మక జర్నలిజంపై ఒత్తిడి పెరిగింది" అని మరి కొందరు విశ్లేషించారు. ఈ రెండు అభిప్రాయాలు భారత ప్రజాస్వామ్యంలో పెద్ద చర్చకు దారితీశాయి.

ప్రభుత్వం తన వాదనలో, తప్పుడు వార్తలు, విద్వేష ప్రచారం, ఉగ్రవాద అనుకూల ప్రచారం, విదేశీ దుష్ప్రచారం, సామాజిక మాధ్యమాల ద్వారా వ్యాపించే అసత్య సమాచారాన్ని అరికట్టడానికి కొన్ని నియంత్రణలు అవసరమని చెబుతోంది. డిజిటల్ యుగంలో పాత చట్టాలు సరిపోవని, ఆన్‌లైన్ వార్తా వేదికలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రభుత్వం పలుమార్లు పేర్కొంది. అయితే జర్నలిస్టుల సంఘాలు, మాజీ న్యాయమూర్తులు, మీడియా పరిశోధకులు, అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ సంస్థలు వేరే ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వారి అభిప్రాయం ప్రకారం, ప్రభుత్వాన్ని విమర్శించే జర్నలిస్టులు, స్వతంత్ర డిజిటల్ మీడియా సంస్థలు, పరిశోధనాత్మక కథనాలు చేసే విలేకరులపై కేసులు, దర్యాప్తు సంస్థల చర్యలు, పన్ను దాడులు, దీర్ఘకాలిక న్యాయపోరాటాలు పెరగడం వల్ల "స్వీయ-సెన్సార్" (సెల్ఫ్ - సెన్సార్ షిప్) అనే పరిస్థితి ఏర్పడుతోందని వారు చెబుతున్నారు. అంటే ప్రభుత్వం నేరుగా వార్తను ఆపకపోయినా, భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కొన్ని మీడియా సంస్థలు స్వయంగా జాగ్రత్త పడుతున్నాయని విమర్శకులు అంటున్నారు.

2014 తరువాత భారత మీడియా రంగంలో మరో ముఖ్యమైన పరిణామం కార్పొరేట్ యాజమాన్య కేంద్రీకరణ. పెద్ద వ్యాపార సమూహాలు వార్తా సంస్థల్లో పెట్టుబడులు పెంచడం వల్ల సంపాదకీయ స్వాతంత్ర్యంపై ప్రభావం పడుతుందా అనే చర్చ బలపడింది. యాజమాన్య ప్రయోజనాలు, ప్రభుత్వంతో వ్యాపార సంబంధాలు, ప్రకటనలపై ఆధారపడే ఆదాయ నమూనా---ఈ మూడు కలిసి వార్తల స్వభావాన్ని ప్రభావితం చేసే అవకాశముందని అనేక మీడియా అధ్యయనాలు పేర్కొన్నాయి. అయితే దీనికి భిన్నంగా, మీడియా సంస్థలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే పెద్ద పెట్టుబడులు అవసరమని, యాజమాన్యం మారిందని మాత్రమే సంపాదకీయ స్వేచ్ఛ కోల్పోయిందని చెప్పలేమని మరో వాదన కూడా ఉంది.

భారతదేశంలో ప్రభుత్వ ప్రకటనలు అనేక మీడియా సంస్థలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రకటనల కేటాయింపు కూడా చాలాసార్లు చర్చకు వచ్చింది. కొన్ని మీడియా సంస్థలు విమర్శనాత్మక కథనాల తర్వాత ప్రభుత్వ ప్రకటనలు తగ్గాయని ఆరోపించగా, ప్రభుత్వం మాత్రం ప్రకటనల కేటాయింపు నిర్ణీత విధానాల ప్రకారమే జరుగుతుందని స్పష్టం చేసింది.

డిజిటల్ మీడియా ఎదుగుదల కూడా ఈ కాలంలో కీలక మార్పు. యూట్యూబ్, స్వతంత్ర న్యూస్ పోర్టళ్లు, సోషల్ మీడియా ఆధారిత జర్నలిజం వేగంగా విస్తరించింది. అదే సమయంలో తప్పుడు సమాచారం, నకిలీ వార్తలు, కృత్రిమ వీడియోలు, విద్వేష ప్రచారం కూడా పెరిగాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సమాచార సాంకేతిక చట్టం కింద పలు నిబంధనలు తీసుకువచ్చింది. ముఖ్యంగా 2021లో అమల్లోకి వచ్చిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్ పెద్ద చర్చకు దారితీశాయి. ప్రభుత్వం ప్రకారం ఈ నిబంధనల ఉద్దేశ్యం డిజిటల్ వేదికల్లో బాధ్యతాయుతమైన సమాచార ప్రసారాన్ని నిర్ధారించడం. అయితే విమర్శకుల అభిప్రాయం ప్రకారం, ఈ నిబంధనల ద్వారా డిజిటల్ మీడియాపై ప్రభుత్వ పర్యవేక్షణ పెరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిబంధనలలోని కొన్ని అంశాలను వివిధ హైకోర్టుల్లో సవాలు చేశారు.

పత్రికా స్వేచ్ఛపై చర్చలో మరో ముఖ్యమైన అంశం జర్నలిస్టులపై నమోదవుతున్న క్రిమినల్ కేసులు. దేశద్రోహం, అక్రమ కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ), పరువునష్టం, ఐటీ చట్టాలు, ప్రజా శాంతి భంగం వంటి వివిధ చట్టాల కింద కొందరు జర్నలిస్టులపై కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వం ప్రతి కేసు చట్టప్రకారమే నమోదైందని చెబుతుంటే, జర్నలిస్టుల సంఘాలు మాత్రం అధికారాన్ని ప్రశ్నించినందుకే కొందరు లక్ష్యంగా మారుతున్నారని ఆరోపిస్తున్నాయి. ఈ ఆరోపణల నిజానిజాలు ప్రతి కేసులో వేర్వేరుగా ఉంటాయి; అందువల్ల అన్ని కేసులను ఒకే కోణంలో చూడడం సరైంది కాదు.

ఈ మొత్తం పరిణామాల ప్రభావం అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చకు వచ్చింది. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచీలలో భారత్ స్థానం గత కొన్నేళ్లుగా దిగజారడంపై దేశీయంగా, విదేశాల్లో విస్తృత చర్చ జరిగింది. ఆ సూచీల పద్ధతిపై భారత ప్రభుత్వం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, అవి భారత వాస్తవ పరిస్థితిని పూర్తిగా ప్రతిబింబించడం లేదని పేర్కొంది. మరోవైపు, ఆ సూచీలు జర్నలిస్టుల భద్రత, చట్టపరమైన ఒత్తిళ్లు, మీడియా స్వాతంత్ర్యం వంటి అనేక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుంటాయని వాటిని రూపొందించే సంస్థలు వివరిస్తున్నాయి.

భారత ప్రజాస్వామ్య బలం కేవలం ఎన్నికలతో మాత్రమే కొలవబడదు. ప్రజలు ప్రశ్నించగలగడం, మీడియా భయపడకుండా వార్తలు ప్రచురించగలగడం, ప్రభుత్వం విమర్శలను సహించగలగడం, కోర్టులు పౌర హక్కులను రక్షించగలగడం---ఈ నాలుగు అంశాలు కలిసి ప్రజాస్వామ్య నాణ్యతను నిర్ణయిస్తాయి. అందుకే పత్రికా స్వేచ్ఛపై జరుగుతున్న చర్చను ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలం లేదా ప్రతికూలం అనే కోణంలో కాకుండా, భారత రాజ్యాంగ విలువల కోణంలో పరిశీలించడం అవసరం.

ఈ నేపథ్యంలో 2014 తరువాత కేంద్రం, రాష్ట్రాల్లో జర్నలిస్టులు, సంపాదకులు, స్వతంత్ర మీడియా సంస్థలు ఎదుర్కొన్న చట్టపరమైన సవాళ్లు, ప్రముఖ కేసులు, కోర్టుల జోక్యం, ప్రభుత్వ చర్యలు, వాటిపై వచ్చిన విమర్శలు కూడా మరింత వివరంగా పరిశీలిద్దాం.

# ప్రజల జీవితాలను మార్చని వాగ్దానాలు హామీలు నిష్ప్రయోజనం



వడ్డేపల్లి మల్లేశం

**సవాళ్లు ప్రతి సవాళ్లతో కాలయాపన రాజకీయ పార్టీలకు తగదు.లి ప్రజల జీవితాలను మార్చని వాగ్దానాలు హామీలు నిష్ప్రయోజనం. పరస్పర విమర్శలు కాలయాపనకే.. వాస్తవాలు తెలియాలంటే నిజనిర్ధారణ జరగాలి.**

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి జరిగిన కృషి దశాబ్దాల చరిత్ర ఆశించిన లక్ష్యాలు చేకూరిన పరిణామాలు అనుభవిస్తున్నటువంటి పరిస్థితులను ఒక్కసారి గమనిస్తే సిద్ధాంతానికి ఆచరణకు సంబంధం లేనట్లు తెలంగాణ ఆకాంక్షలకు సాధించిన రాష్ట్రానికి పొంతన ఏమాత్రం లేదు. తొలి పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలన కాలంలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేసే క్రమంలో రెండు మూడు సంవత్సరాలు మినహాయిస్తే మిగతా కాలమంతా పార్టీలను మార్చడం ఇతర పార్టీల నుండి సభ్యులను లాక్కోవడం బంగారు తెలంగాణ పేరుతో కాలయాపనే తప్ప సాధించినది మనకు అంతగా కనిపించదు. ఒకవేళ సాధించినది ఏమాత్రం ఉన్న అది లక్ష్యానికి అనుగుణంగా మాత్రం లేదు తెలంగాణ రాష్ట్ర సాధనకు సంబంధించి ప్రొఫెసర్ జయశంకర్ గారు ఇచ్చినటువంటి వివరణ కోల్పోయినటువంటి ఆత్మగౌరవం ఆస్తులు సంపద స్వరాష్ట్రంలో సమకూరినాయా ప్రజలకు ఆత్మగౌరవం దక్కిందా అని ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉంది. దళితులను ముఖ్యమంత్రి చేస్తానని దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని బంగారు తెలంగాణ సాధిస్తామని ఇచ్చిన హామీ నినాదంగానే మిగిలిపోయింది. ఇక దళిత బంధు పేరుతో ప్రభుత్వం చేసిన ఖర్చు పండించే రైతుకు చేకూరాలి కానీ అది డబ్బున్న వాడికి ఇతర దేశాల్లో దర్జాగా ఉన్న వాడి జేబుల్లోకి సొమ్మంతా చేరింది. గుట్టలు చెట్లు, రోడ్లు, గనులు అడవులకు ఎవరి పేరున ఉంటే వారికి ప్రజా ధనం రైతుబంధు పేరుతో అప్పనంగా కట్టబెట్టడం జరిగింది. ఇదంతా ప్రజలకు జరిగిన ద్రోహం తెలంగాణ సాధించిన తర్వాత జరిగిన మోసమే. అఖిలపక్షాలతో సమావేశాలు ఏర్పాటు చేసి సలహాలు తీసుకుంటామని, ప్రతిపక్షాలను గౌరవిస్తామని ఇచ్చిన హామీలు ఏనాడు నెరవేరకపోగా చట్ట సభల నుండి ప్రతిపక్షాలను నిర్దాక్షిణ్యంగా బయటికి గెంటి వేయడం జరిగింది. ఇదేమిటరంటే మీరు ఉమ్మడి రాష్ట్రంలో మమ్ములను బయటికి గెంటివేయలేదా అనే సమాధానం తప్ప స్వరాష్టంలో సాధించిన విజయానికి గుర్తుగా మాత్రం స్వీకరించిన సందర్భాలు లేవు .ఇక సిపిఐ కాంగ్రెస్ పార్టీ నుండి బలవంతంగా పార్టీ మార్పిడి చేయించుకుని తమ సభ్యుల సంఖ్యను పెంచుకొని ప్రభుత్వాన్ని బలోపేతం చేసుకోవడం జరిగింది తప్ప ఇచ్చిన హామీలు వాగ్దానాలు ఏ మేరకు అమలయినాయి అని తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో ఏనాడు పరీక్షించుకోని కారణంగా బుద్ధి జీవులు మేధావులు సామాన్య ప్రజలు కూడా రాష్ట్రం సాధించినా ప్రజలకు మోసమే జరిగిందని అవగాహనలో భాగంగా 2023లో బి ఆర్ఎస్ ను కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టినా పద్ధతులు, వాగ్దానాలు, హామీలలో ఏ మాత్రం తేడా లేదు. పైగా విమర్శించుకోవడం సవాళ్లు విసురుకోవడం ఆధిపత్యాన్ని చలాయించడం నిరంతరం కొనసాగి ప్రస్తుతం అదే మూసలో కొనసాగుతున్నది.

తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు టిఆర్ఎస్ అలాగే బిజెపి మూడు పార్టీలు కూడా పరస్పరం విమర్శించుకోవడం జరుగుతుంటే టి ఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు సవాళ్లు విసురుకుంటున్నాయి. ఎక్కడికొస్తావు? ఏం తెస్తావ్? ఏం డిస్కస్ చేద్దాం? నువ్వు ఎంతమందికి భూములను పంచినావు? ఎంతమందికి రుణ పంపిణీ జరిగింది? అని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే ఎక్కడైనా చర్చించడానికి సిద్ధమని దమ్ముంటే రమ్మని మాటలకే పరిమితం అవుతున్నారు తప్ప ఎక్కడ కూడా చర్చ జరిగింది లేదు ప్రజల సమక్షంలో నిజనిర్ధారణ కొనసాగింది లేదు. ఇక టిఆర్ఎస్ పాలనా కాలంలో నీటి వనరులకు సంబంధించి నిర్మించిన అనేక ప్రాజెక్టులు ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఇతర అనేక రంగాలలో అవినీతికి అలవాలమైనటువంటి టిఆర్ఎస్ పాలనా కాలాన్ని విచారణ జరిపించినప్పటికీ ఇప్పటివరకు ఒక్క దోషిని కూడా బోనులో నిలబెట్టిన దాఖలా లేదు. పైగా లొట్ట పీసు కేసులంటూ ప్రభుత్వాన్ని అతిగా విమర్శించడం ముఖ్యమంత్రిని మంత్రులను అవమానపరచడం పరిపాలన చేతకాద ని, అవగాహన లేదని, తెలివి తక్కువ దద్దమ్మలని విమర్శిస్తున్న తీరు ఇవాళ ప్రభుత్వం యొక్క బలహీనతకు ప్రతిపక్ష పార్టీ యొక్క కు సంస్కారానికి నిదర్శనంగా భావించవలసి వస్తున్నది. టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు పార్టీలు కూడా సవాళ్లు ప్రతి సవాళ్లు విసురుకుంటున్నా నిజ నిర్ధారణ జరిగిన దాఖలా లేదు.

టిఆర్ఎస్ హయాంలో పేదలకు భూమిని ఉచితంగా సరఫరా చేస్తామని ముఖ్యంగా దళితులకు ఇస్తామన్న మూడెకరాల భూమి ఎక్కడ కూడా అమలు చేయలేదు పైగా ప్రజాధన మంతా రైతుబంధు పేరుతో జమీందారులకు భూస్వాములకు అప్పనంగా కట్టబెట్టడం జరిగింది. అనేక కేసులలో దోషిగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క కేసును కూడా పూర్తిగా విచారించిన సందర్భం కనిపించడం లేదు అంటే రెండు పార్టీలు పరస్పర అవగాహనతో ఉన్నాయా అనే అనుమానం ప్రజల్లో వస్తున్నట్లు ప్రజలు ప్రజాస్వామిక వాదులు అనుమానం వ్యక్తం చేయడం విడ్డూరమే కదా! టిఆర్ఎస్ లక్ష కోట్ల అవినీతికి పాల్పడిందని స్వయంగా ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ దానికి సంబంధించినటువంటి విచారణ ఏనాడు కూడా ప్రారంభం కాలేదు అలాంటప్పుడు ఏ పార్టీ యొక్క విమర్శలు నమ్మాలి? ఎవరి ఆరోపణలు నిజమో అర్థం కావడం లేదు. రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ చెబుతుంటే టిఆర్ఎస్ తన పాలనా కాలంలో ఏనాడు కూడా అలాంటి ప్రయత్నం చేయనప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీని విమర్శించడం అంటే ఇందులోని ఔచిత్యం ఏమిటో బోధపడడం లేదు. ఇక రైతు భరోసా పేరుతో ఇస్తున్నటువంటి కాంగ్రెస్ తన వ్యూహాన్ని ప్రణాళికను మధ్య మధ్యన ఎగపెట్టినట్లు కాంగ్రెస్ పార్టీని టిఆర్ఎస్ విమర్శిస్తున్నది. ఇక టిఆర్ఎస్ ప్రకటించి అమలు చేసిన అనేక పథకాలను కాంగ్రెస్ ఎగ పెట్టినట్లు విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం తన హయాంలో మూసి ప్రక్షాళన చేపట్టడానికి ఇతర వ్యూహాత్మక నిర్మాణాలను చేపడుతూ యువతకు ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నిస్తున్నట్లు ఫ్యూచర్ సిటీ పేరుతో నిర్మాణం చేస్తున్నట్లు చెప్పుకుంటున్నది. టిఆర్ఎస్ చేస్తున్నటువంటి ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు పెద్ద మొత్తంలో తిప్పి కొట్టడం లేదు కారణం ఏమిటి? ఏ ప్రభుత్వం హయాంలో ఎంత ప్రజల కోసం ఖర్చు చేయడం జరిగింది? చేపట్టిన పథకాలేమిటి? ఎంతవరకు ప్రయోజనం చేకూరింది? ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం ఏ ప్రభుత్వం ఎంత ఖర్చు చేసింది? అనే వివరాలు గణాంకాలను ఇవాళ ప్రజల ముందు పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే రెండు పార్టీలకు తోడు బిజెపి కూడా మూడవ పార్టీగా పరస్పరం విమర్శించడం దారుణంగా మారింది. టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ధాన్యం కొనుగోలు విషయంలోనూ ఇతరత్రా బిజెపి శ్రేణులు పర్యటించినప్పుడు బిజెపి శ్రేణులను తరిమికొట్టిన సందర్భాన్ని మనం చూడవచ్చు. అలాగే ప్రస్తుతం ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యకలాపాలను పరీక్షిస్తున్న సందర్భంలో చేస్తున్నటువంటి ఆరోపణలకు వాస్తవానికి పొంతన లేకుండా అనునిత్యం విమర్శలతోనే కాలయాపన జరుగుతున్నది. విద్యా వైద్యం సామాజిక న్యాయానికి సంబంధించి బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన దాఖలా లేరు ఎందుకంటే టిఆర్ఎస్ పార్టీ కూడా తన పాలనాకాలంలో ఏనాడూ కూడా విద్య వైద్యం గురించి పట్టించుకోలేదు ఆ రెండు రంగాలను పూర్తిగా ప్రైవేటుపరం చేసింది కనుకనే ప్రస్తుత ప్రభుత్వాన్ని విమర్శించడం లేదు. ఇవాళ ప్రజలు కోరుకునేది కేవలం పథకాలు హామీలు కాదు ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి మానవభివృద్ధి సాధించే క్రమంలో విద్యా వైద్యానికి పెద్ద మొత్తంలో ప్రజలు ఖర్చు చేస్తున్న దృష్ట్యా ఆ ఖర్చును ప్రభుత్వమే భరించే నూతన విద్యా వైద్య విధానం కావాలని కోరుకుంటున్నారు. కానీ ప్రజల ఈ డిమాండ్లను ఏ పార్టీ కూడా ఇప్పటివరకు ఆమోదించిన దాఖలా లేదు. ఈ విషయంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ తో సహా బిజెపి కూడా ప్రజల డిమాండ్లను పక్కన పెడుతున్నవి.





ప్రభుత్వాల విధానాలలో ఎవరి శాతం ఎంత? విమర్శించుకున్న కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల యొక్క




## మేధావుల సమక్షంలో విచారణ జరగాలి

ప్రజలు కోరుకుంటున్నది ఏమిటి? ప్రభుత్వాలు చేస్తున్న ఖర్చు ఏ రంగాలపైన? ఏ వర్గ ప్రయోజనం కోసం? ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నదా? అవినీతికి పాల్పడినటువంటి టిఆర్ఎస్ కాంగ్రెస్ పరస్పరం విమర్శించుకుంటున్న సందర్భంలో ఆ అవినీతి నిగ్గు తేల్చాల్సిన అవసరం చాలా ఉన్నది. పరస్పరం అవినీతిని మర్చిపోవడం కోసం చేసిన నేరాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం ఆరోపణలు సవాళ్లతో కాలయాపన చేస్తూ ఉంటే ప్రజలు చూస్తూ ప్రేక్షక పాత్ర పోషించవలసిందేనా?. కోట్లాది ప్రజాధనం అనేక రూపాల్లో దుర్వినియోగం జరుగుతూ ఉంటే ఆరోపణలతో సరిపుచ్చడం ప్రజామోదయోగ్యం కాదు. నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం పేరుతో తెలంగాణ రాష్ట్ర సాధన జరిగితే తొమ్మిదిన్నర సంవత్సరాల టిఆర్ఎస్ పాలనా కాలంలో కానీ రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో కానీ ఆ లక్ష్యం వైపుగా ప్రభుత్వం యొక్క అడుగులు పడలేదు. సాంప్రదాయ పద్ధతిలో ఉమ్మడి రాష్ట్రాల కంటే మరింత హీనంగా పాలన కొనసాగుతూ ఉంటే విద్య రంగానికి ఉమ్మడి రాష్ట్రము కంటే కూడా అత్యంత హ్హా?యమైన స్థాయిలో తక్కువ నిధులను కేటాయించడం అంటే మన బాధ్యతను విస్మరించడమే కదా! అలాంట ప్పుడు రాష్ట్రాన్ని సాధించి ప్రయోజనం ఏమిటి? పరస్పరం విమర్శలు చేసుకోవడం సవాళ్లు విసురుకోవడం కోసం ఆధిపత్యాన్ని చలాయించడం కోసమేనా? కాంగ్రెస్ టిఆర్ఎస్ లో తలపడేది బిజెపి పార్టీ మధ్యలో చొరబడేది. ఈ మూడు పార్టీల యొక్క కల్పిత విమర్శలోని వాస్తవాలు ఏ పార్టీ ప్రభుత్వంలో ఎంత దుర్వినియోగం జరిగింది అవినీతికి పాల్పడినటువంటి రంగాలు ఏమిటి? ఎంత మొత్తములో ప్రజాధనం దుర్వినియోగం జరిగింది తేల్చవలసిన అవసరం ఉంది. పరస్పరం అవినీతి బాగోతాన్ని బట్టబయలు చేయడం కోసం మేధావులు బుద్ధి జీవులు సామాజికవేత్తల సమక్షంలో నిజ నిర్ధారణ జరగాల్సిన అవసరం చాలా ఉంది. అలాగే ఆర్థిక సాంకేతిక నిపుణులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా రాజకీయ పార్టీల యొక్క రశీ కు బొంకు విమర్శలు సవాలను తిప్పి కొట్టాల్సినటువంటి అవసరం ఉంది. అప్పుడు గాని రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకునే ప్రయత్నం విరమించుకోవు. కాలయాపనకు విమర్శలు చేయడం మానుకోవు. ప్రజల దయనీయ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి పాకులాడవు. అంటే ప్రజలను యాచకులుగా బానిసలుగా చూస్తున్న నేటి ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు ఉచితాలు తాయిలాల రూపంలో వెదజల్లి ప్రజలను బలి పశువులను చేయాలనుకోవడాన్ని ఇంకా ఏమాత్రం కూడా ప్రజలు భరించడానికి సిద్ధంగా లేరని రాజకీయ పార్టీలు గుర్తిస్తే మంచిది. అందుకోసమే రాజకీయ పార్టీల గుట్టురట్టు చేయడానికి ఈ బహిరంగ విచారణ అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రం నిజమైన పద్ధతిలో విచారణ చేయగలిగితే దేశంలోని అవినీతిని ప్రభుత్వాల యొక్క అసమర్థతను అంచనా వేయడానికి ఆస్కారం ఉంటుంది. అప్పుడు కానీ ప్రజల పక్షాన పాలకులు పనిచేయడానికి సిద్ధపడరు. తెలంగాణ రాష్ట్రం నామమాత్రంగా ఏర్పాటు జరిగినప్పటికీ లో పాయి కారి ఒప్పందాలు అదేవిధంగా పాత పద్ధతిలోనే కొనసాగుతున్నట్లు వాటికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందని ఇటీవల కొన్ని సంఘటనలు రుజువు చేస్తున్నాయి.




# కాసుల కోసమే విద్యార్థి సంఘాల పోరాటమా..?




తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నామని ప్రకటిస్తున్న కొంతమంది విద్యార్థి సంఘ నాయకుల వ్యవహారశైలి ఇటీవల విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. పగటి వేళల్లో కళాశాలల ఎదుట ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు, మీడియా సమావేశాలు, సోషల్ మీడియాలో వ్యతిరేక పోస్టులు,నిర్వహిస్తూ కార్పొరేట్ విద్యాసంస్థలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసే నాయకులే, రాత్రి సమయాల్లో అదే విద్యాసంస్థల యాజమాన్యాలతో రహస్యంగా సమావేశమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ సమావేశాల్లో ఏమి జరుగుతోంది ? విద్యార్థుల సమస్యల పరిష్కారమా? లేక రాజీ రాజకీయాలా? అనే ప్రశ్నలు ఇప్పుడు విద్యార్థి లోకంలో ప్రధాన చర్చగా మారాయి.

ఈ వ్యవహారం కరీంనగర్ జిల్లాలో పెద్ద ఎత్తున జరుగుతుంది అని చర్చ మొదలైనది,కొందరు విద్యార్థులు, తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్న అనుమానాల ప్రకారం, ఉద్యమాల పేరుతో యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకువచ్చి, ఆ తరువాత తెర వెనుక రాజీలు జరుగుతున్నాయనే ప్రచారం ఉంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారిక నిర్ధారణ లేదు.

### ఉద్యమాలు విద్యార్థుల కోసమా... వ్యక్తిగత ప్రయోజనాల కోసమా ?

ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభమైన వెంటనే అధిక ఫీజులు, బలవంతపు వసూళ్లు, హాస్టల్ సమస్యలు, నాసిరకం భోజనం, పుస్తకాలు , యూనిఫామ్, అధ్యాపకుల కొరత, అనుమతుల ఉల్లంఘనలు వంటి అంశాలపై కొందరు విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేపడుతున్నాయి. మీడియా సమావేశాలు, పత్రిక ప్రకటనలు నిర్వహించి యాజమాన్యాలపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.కానీ కొద్ది రోజుల తరువాత అదే అంశాలు ఎందుకు చల్లబడిపోతున్నాయి? విద్యార్థుల సమస్యలు పూర్తిగా పరిష్కారం కాకుండానే ఉద్యమాలు ఎందుకు ఆగిపోతున్నాయి? అనే ప్రశ్నలు తరచూ వినిపిస్తున్నాయి.

కొంతమంది విద్యార్థుల అభిప్రాయం ప్రకారం, పెద్ద ఎత్తున ప్రారంభమైన నిరసనలు ఒక్కసారిగా ఆగిపోవడం, తర్వాత అదే నాయకులు విద్యాసంస్థల కార్యక్రమాల్లో కనిపించడం అనుమానాలకు కారణమవుతోందని అంటున్నారు.

నిజంగా విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యాయా ? లేక తెర వెనుక రాజీ ఒప్పందాలు జరిగాయా? అన్నది స్పష్టత అవసరమైన అంశంగా మారింది.

### విద్యార్థుల విశ్వాసమే పెట్టుబడిగా మారిందా?ఖ

ఉద్యమాలపై నమ్మకంతో విద్యార్థులు, తల్లిదండ్రులు సంఘాల వెంట నిలుస్తుంటారు.అయితే ఆ విశ్వాసాన్ని కొందరు నాయకులు తమ వ్యక్తిగత



ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. కార్పొరేట్ విద్యాసంస్థలపై ఒత్తిడి తీసుకువచ్చి, తర్వాత రాజీ చర్చలు జరిపి, చివరకు ఉద్యమాన్ని విరమించుకోవడం వంటి ఆరోపణలు విద్యార్థుల్లో నిరాశ కలిగిస్తున్నాయి.దీంతో నిజాయితీగా విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్న సంఘాల ప్రతిష్ఠ కూడా దెబ్బతింటోందని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. కొందరి చర్యల వల్ల మొత్తం విద్యార్థి ఉద్యమాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని వారు చెబుతున్నారు.

### కార్పొరేట్ విద్యాసంస్థల ప్రభావం ఎంత?

విద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చేశారనే విమర్శలు కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎన్నో సంవత్సరాలుగా ఉన్నాయి. అధిక ఫీజులు, ర్యాంకుల ప్రచారం, మార్కెటింగ్ పోటీ, విద్యార్థులపై ఒత్తిడి, అనుమతుల నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలు తరచూ వెలుగులోకి వస్తుంటాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థి సంఘాల పాత్ర మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందని విద్యావర్గాలు సూచిస్తున్నాయి.

## రైతు మూడవ డిస్కం రద్దు చేయాలి




రైతు మూడవ డిస్కం రద్దు చేయాలి NPDCL SPDCా ప్రైవేటీకరణ కుట్రలను అడ్డుకుందాం నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి విబి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలి అని చొప్పదండి మండల కేంద్రంలోCITU AIAWU AIKAS మూడు సంఘాల ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించడం జరిగింది. సందర్భంగా సదస్సు ను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పునుటి శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు రాయకండి శ్రీనివాస్ సిఐటియు జిల్లా కోశాధికారి జి రాజేష్ గారు రైతు సంఘం శేఖర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా పోరాడి వామపక్షాలు మద్దతుతో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసింది . వి బీ జి రామ్ జి చట్టాన్ని తెచ్చింది. 125 రోజులు పని దినాలను ప్రచారం చేస్తున్నారు, కానీ నిధులు కేటాయింపు బాధ్యతనుండి కేంద్ర ప్రభుత్వం తప్పుకున్నది. గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇచ్చేది దానిలో 40% కోత పెట్టి 60 శాతం మాత్రమే ఇస్తారట. 40% నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్తున్నారు. వ్యవసాయ పనుల సీజన్ లో 60 రోజులు పని బంద్ చేయాలని కొత్త చట్టంలో ఉన్నది. కనీస వేతనాలు గురించి కొత్త చట్టంలో పేర్కొనలేదు. ఉదయం సాయంత్రం పని ప్రదేశంలో ఫోటోలు అప్లోడ్ చేయాలి ఫోటోలు అప్లోడ్ అయితేనే వేతనాలు వస్తాయి లేకపోతే రావు. పని గ్రామపంచాయతీ ఎంపిక చేసే అవకాశం దీనిలో లేదు. కేంద్ర ప్రభుత్వమే ఎప్పుడు ఎవరికి ఎక్కడ పని పెట్టాలి అనేది నిర్ణయిస్తారు . మెట్లు అసిస్టెంట్లు కొత్త చట్టం అమలు అయితే కొనసాగే అవకాశం ఉండదు వారి ఉద్యోగాలు పోయే ప్రమాదం ఉంది . కూలీల పని హక్కును హరించే కొత్త చట్టాన్ని మన రాష్ట్రంలో అమలు చేయకూడదని విజ్ఞప్తి చేస్తున్నాశీ. కానీ రాష్ట్ర ప్రభుత్వానికి దున్నపోతుని వర్షం పడ్డట్టు అవుతుంది కనీస ఉల్కు పలుకు లేదు, పేద ప్రజలకు నష్టం కలిగించే ఈ చట్టాన్ని అమలు చేయమని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడంలో రేవంత్ సర్కారు పూర్తిగా విఫలమైంది . గతంలో ఉన్నటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో ఉన్న సర్వహక్కులను ఈ వీబీజీ రాంచి చట్టం మొత్తం మింగేసింది ఇది కనుక దేశంలో అమలు అయితే కాయ కష్టం చేసుకునేటువంటి కార్మికులు తమ హక్కులు మొత్తం పోయే ప్రమాదం ఉంది అదేవిధంగా కార్మికులకు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చింది ఈ కోడ్ల వలన సబ్బండ కార్మిక వర్గం తమ హక్కులు కోల్పోతూ బానిసత్వంలోకి నెట్టబడుతున్నారు అదేవిధంగా థర్డ్ డిస్కం పేరుతో స్మార్ట్ మీటర్లు పెట్టి సబ్సిడీలు ఎత్తివేసే ప్రయత్నంలో భాగంగా ఎవిద్యుత్ సవరణ బిల్లును తీసుకోవచ్చింది ఈ బిల్లు వలన పేదలు రైతులు అనేక అవస్థలు పడుతూ బిల్లులు చెల్లించలేక బానిసత్వం లోకి నెట్టబడతారు అందుకోసమే పై సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమరశీలమైన సంఘటితమైన పోరాటాలని గ్రామస్థాయి నుండి ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు గంగిపల్లి కుమారు మావురం శ్రీనివాస్ చంద్రారెడ్డి రాజిరెడ్డి నాగభూషణం కృష్ణారి మారం సత్తయ్య గుండేటి శేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం చెక్కపల్లి లావణ్య గుంటు క రాణి పద్మ సుగుణ పాల్గొన్నారు....

## వేములకుర్తి లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో(బండమిదిబడి)లో ప్రీ ప్రైమరీ తరగతులను సర్పంచ్ తరి రామనుజం, ప్రధానోపాధ్యాయులు గంగమణి,ఎస్ ఎం సి చైర్మన్ మగ్గిడి భవాని ప్రారంభించారు.అనంతరం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి ఆశీర్వాదాలు అందించారు. ప్రతి చిన్నారి ప్రభుత్వ పాఠశాలలో చేరి నాణ్యమైన విద్యను అభ్యసించాలని,ప్రి ప్రెమరి తో పాఠశాల లో విధ్యర్ధుల సంఖ్య మరింత గా పెరుగుతోందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమాజీ సంయుక్త కార్యదర్శి పెంట లింబద్రి, నాయకులు నాంపల్లి వెంకటాద్రి,బుర్రి ముత్యం, ఉపాధ్యాయురాలు హర్షశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# మాలిక్ కియా సర్వీసింగ్ క్యాంపు సెంటర్ ప్రారంభం




జనసైన్యం సిటి

కరీంనగర్ లోని మాలిక్ కియా షోరూమ్ లో కొత్తగా సర్వీస్ క్యాంపు సెంటర్ ను ప్రారంభించారు వాన దారుల సౌకర్యార్థం కోసం వాహనాలు రోజుల తరబడి సర్వీస్ కోసం నిరీక్షించకుండా ఎప్పటికప్పుడే వానలు సర్వీసింగ్ చేసి పంపించే విధంగా మాలిక్ కియా సిబ్బంది సిద్ధంగా చేశారు.ఈ క్యాంపు శుక్రవారం నుంచి 12వ తేదీ వరకు కొనసాగుతుందని యజమాన్యం తెలిపారు.

## కరీంనగర్ అర్బన్ బ్యాంక్ ఎన్నికల ఫలితాలపై ట్రిబ్యునల్ స్టే



**జనసైన్యం సిటి**

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికల వ్యవహారంలో వరంగల్ కోపరేటివ్ ట్రిబ్యునల్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇటీవల నిర్వహించిన ఎన్నికల ఫలితాలపై స్టే విధిస్తూ, ఎన్నికలకు ముందు ఉన్న పర్సన్ ఇన్‌చార్జి (పీఐసీ) గడ్డం విలాస్ రెడ్డి నేతృత్వంలోని కమిటీని కొన్ని షరతులతో కొనసాగించాలని ఆదేశించింది. అయితే రోజువారీ పరిపాలనా వ్యవహారాలు మాత్రమే నిర్వహించాలని, ఎలాంటి కీలక విధానపరమైన నిర్ణయాలు తీసుకోవద్దని స్పష్టం చేసింది.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత లోపించిందని ప్రాథమికంగా భావించిన ట్రిబ్యునల్, ఓటరు జాబితా తయారీలో గందరగోళం, అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు అభిప్రాయపడింది. ముఖ్యంగా జనరల్ బాడీ సమావేశాలకు హాజరు కాని వారికి కూడా ఓటు హక్కు కల్పించడంపై ప్రశ్నలు లేవనెత్తింది.ఎన్నికల ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాలు, నిబంధనల ఉల్లంఘనలపై జిల్లా సహకార అధికారి కౌంటర్ దాఖలు చేయాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. అలాగే ఓటరు జాబితా తయారీ, ఎన్నికల ప్రకటన, ఎన్నికల నిర్వహణలో జరిగిన అంశాలపై పూర్తి వివరాలను వారం రోజుల్లో సమర్పించాలని జిల్లా సహకార అధికారి, ఎన్నికల అధికారిని ఆదేశించింది.ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ పత్రాలు, ఓటరు జాబితా, బ్యాలెట్ పత్రాలు తదితర అన్ని ఎన్నికల రికార్డులను భద్రంగా సంరక్షించాలని కూడా ట్రిబ్యునల్ స్పష్టం చేసింది.ఈ వ్యవహారానికి సంబంధించి ఓపీ నెం.2/2025లో ఐఏ నెం.163/2025ను గడ్డం విలాస్ రెడ్డి దాఖలు చేయగా, ఆయన తరపున అడ్వకేట్ నరసింహాచార్యులు వాదనలు వినిపించారు. అలాగే ఓపీ నెం.2/2025లో ఐఏ నెం.166/2025ను అలుగు విద్యాసాగర్, మంగి రవీందర్ దాఖలు చేయగా, వారి తరపున అడ్వకేట్ రామాంజనేయులు వాదనలు వినిపించారు.



హరికిషన్ కు జన్మదిన శుభాకాంక్షలు

## కవితమ్మ అంటే కాంగ్రెస్ పార్టీకి భయం.



**జనసైన్యం సిటి**

తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకురాలు కుతాడి రజిత గారి ఆద్వర్యంలో తిగలగుంటపల్లికి చెందిన చిదురు సుశీలవాణి కవితమ్మ నాయకత్వం పట్ల నమ్మకంతో తెలంగాణ రక్షణ సేనలో చేరడం జరిగింది సుశీలవాణి గారికి జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ కు కవితమ్మ అంటే భయం తెలంగాణ రక్షణ సేనను ఎదుర్కొనే దమ్ములేక పోలీసుల ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం సృష్టించి అక్రమంగా నిన్న కవితమ్మను అరెస్ట్ చేసి తీవ్రమైన ఇబ్బందులకు గురి చేసినారు. ఒక మాజీ పార్లమెంట్ సభ్యురాలు అనే గౌరవం కూడ లేకుండా పోలీసులు ఇష్టం వచ్చినట్లు వారిని క్రింద పడేయడం కారుకు వేసి గుద్దడం ఇదంతా ప్రభుత్వం పోలీసులతో కవితమ్మ చిత్రహింసలకు గురి చేయడాన్ని యావత్ తెలంగాణ సమాజం చూస్తుంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఆరు గ్యారెంటీలు నాలుగు వందల హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది. ఉద్యమకారులకు ఇచ్చిన వాగ్దానం కానీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీ కానీ, ముసలోళ్లకు ఇస్తామని చెప్పిన పించను, విద్యార్థులకు స్కూటి బండి, మహిళలకు ఇరవై ఐదు వందల రూపాయలు, తలం బంగారం ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, గర్షకుర్తి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన కరీంనగర్ నగర మేయర్

**జనసైన్యం సిటి**

కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని 2వ డివిజన్ చంద్రపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ చౌకధరల రేషన్ దుకాణాన్ని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సులభంగా అందేలా నగరంలో అవసరమైన ప్రాంతాల్లో ప్రజా సౌకర్యాలను విస్తరిస్తున్నామని తెలిపారు. కొత్త రేషన్ దుకాణం ఏర్పాటు వల్ల చంద్రపురి కాలనీతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన ప్రజా పంపిణీ సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ సేవలను కూడా మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. నగర అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని మేయర్ స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి నగరపాలక సంస్థ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు, సంబంధిత శాఖ అధికారులు మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ సిబ్బంది పాల్గొన్నారు. కొత్త రేషన్ దుకాణం ప్రారంభం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ నగర మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ



**జనసైన్యం సిటి**

సమాజ సేవకు అంకితభావంతో పనిచేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, చింతకుంట టీఆర్కే నగర్‌లో 40 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.లయన్స్ ఇంటర్నేషనల్ 320+ జిల్లా గవర్నర్ లయన్ మోర భద్రేశం పిలుపు మేరకు నిర్వహించిన ఈ సేవా కార్యక్రమంలో లయన్ చిలుపూరి రాములు--జ్యోతి దంపతుల కుమార్తె చిరంజీవిని శ్రీ వర్షిత, లయన్ బండారి గంగాధర్--మాధవి దంపతుల మనుమరాలు చిరంజీవిని చైత్రిక పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు క్రీడా దుస్తులను అందజేసి వారి ఆనందాన్ని రెట్టింపు చేశారు.ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ, పుట్టినరోజులను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. చిన్నారులకు క్రీడా దుస్తులు అందించడం ద్వారా వారిలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందడంతో పాటు ఆరోగ్యవంతమైన జీవనశైలికి ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ ననువాల గిరిధర్ రావు, కార్యదర్శి లయన్ పాశం నర్సింహా రెడ్డి, కోశాధికారి లయన్ చిలుపూరి రాములు, జోనల్ ఛైర్‌పర్సన్ లయన్ మానువాడ శంకర్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ మెంబర్ లయన్ అక్కినపల్లి అజయ్ కుమార్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ లయన్ బండారి గంగాధర్, డైరెక్టర్లు లయన్ ఉదారం వెంకటస్వామి, లయన్ వూట్ల దేవయ్య, లయన్ గుజ్జుల రామకృష్ణ, లయన్ లేడీ చిలుపూరి జ్యోతి, లయన్ లేడీ వూట్ల వనిత తదితరులు పాల్గొన్నారు.

## నాగన్న మృతి కళా రంగానికి తీరనిలోటు



**జనసైన్యం సిటి**

తన అద్భుతమైన కంఠంతో జనాన్ని మైమరిపించి, చైతన్యం వైపు నడిపించిన ప్రజా గాయకుడు అరుణోదయ నాగన్న మృతి కళా రంగానికి తీరని లోటని జన జాగృతి కళా సమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సీనియర్ కళాకారుడు నాగన్న గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ లో తమ కార్యాలయంలో సంపత్ మాట్లాడుతూ "అరుణోదయ" ద్వారా వేలాది సామాజిక చైతన్య గీతాలు ఆలపించి లక్షలాది హృదయాలను ఆకట్టుకున్న నాగన్న గొంతు అజరామరమని కీర్తించారు. గద్దర్, అరుణోదయ రామారావు వంటి ప్రసిద్ధ ప్రజాగాయకులతో ఆయన ఆడి పాడారని గుర్తు చేశారు. అలాంటి అరుదైన గొంతు "నభూతో నభవిష్యతి" అన్నారు.

## ప్రకృతి రిహ్యాబ్ సెంటర్ ను సందర్శించిన శిక్షణ కలెక్టర్ హరి ప్రసాద్



**జనసైన్యం సిటి**

మాదకద్రవ్యాల బారిన పడి పోలీస్ కేసుల్లో ఇరుక్కున్నవారి భవిష్యత్తును పునర్మించడానికి ప్రకృతి సంస్థ వ్యవస్థాపకులు మూగ జయశ్రీ ఆధ్వర్యంలో ప్రముఖ సైకాలజిస్ట్ నాగేశ్వర్ గాలిపల్లి శాస్త్రీయ కౌన్సిలింగ్ ప్రక్రియల సమాహారంతో మానసిక మరియు కెరీర్ సంబంధిత విషయాలలో ఆధ్యాత్మిక మానసిక పరివర్తన కార్యక్రమం 'స్పార్క్' ద్వారా స్థానిక అశోక్ నగర్ లోని ప్రకృతి ఐ ఆర్ సి ఎ సంస్థలో రెండు తెలుగు రాష్ట్రాలలోని వివిధ జిల్లాలకు చెందిన యువకులకు నిర్వహిస్తున్నఇగ్నైట్ మరియు స్పార్క్ ప్రోగ్రాంలు నిజంగా అభినందనీయమని శిక్షణ కలెక్టర్ హరిప్రసాద్ IAS అన్నారు..భారత ప్రభుత్వంలోని మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ ఓ ఎంపవర్ మెంట్ సహకారం తో నడుస్తున్న డిఅడిక్షన్ ఓ రిహ్యాబిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతితో కలిసి ఆయన సందర్శించారు.. ఈ సందర్భంగా డ్రగ్స్ భారిన పడిన యువకులకు కెరీర్ పైన మార్గదర్శనం చేశారు..మళ్ళీ ఇలాంటి తప్పులు చేయకుండా ఉండాలని సూచించారు..డి డబ్ల్యూ ఓ సరస్వతి మాట్లాడుతూ క్రమ శిక్షణ తో కుటుంబ విలువలను కాపాడాలని కోరారు.. ఈ కార్యక్రమం లో ఐ ఆర్ సి ఎ ప్రాజెక్టు కోర్డినేటర్ నాగేశ్వర్ గాలిపల్లి, స్వధార్ సూపరింటెండెంట్ రమాదేవి, నషా ముక్త భారత్ అభియాన్ జిల్లా కమ్యూనిటీ ఎడ్యూకేటర్ కుతాడి తిరుపతి, డా.ఫతా, ఇంచార్జిలు కల్పన న్యాలకొండ, మారుతీ ,సంతోష్ గజ్జెల, గడ్డం మహేష్, అనుపమ అంజని ,కిరణ్మయి,కాకి విజయ్,రాజశేఖర్, విజయకుమార్ శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అధ్వర్యంలో లింబద్రి కి సన్మానం




జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ సినియర్ ఆర్ యం పి,పియం,పి వైద్యులు పెంట లింబద్రి ని శుక్రవారం మెట్ పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెల్లుల శ్రీనివాస్ రావు,లయన్స్ క్లబ్ సభ్యులు నగునూరి గంగాధర్ లు శాలువతో సన్మానించి, జ్ఞాపిక అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్యక్రమంలో మాలేపు శంకర్,గుమ్మల నరేష్, నాంపల్లి వెంకటాద్రి,పోన్నం గణేష్, దోనికెన శ్రీనివాస్, సున్నం రాకేశ్,సెరిసెల మహేష్, అరె రాకేష్,మెగిలి శ్రీకాంత్,పుప్పాల రాజేష్, ల్యాబ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## పేదలు గూడు కోసం ఉద్యమించేది కమ్యూనిస్టులే




హనుమకొండ: పేదలకు ఇందిరమ్మ రాజ్యం తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి రాగానే వారి గూడును కూల్చివేయడం దుర్మార్గమని సీపీఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరిధిలోని గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి నగర్ లో ఇండ్ల కూల్చివేత జరిగిన విశ్రమించకుండా ఇండ్ల స్థలాలు, గూడు కోసం పేదలు చేపట్టిన భూపోరాటంలో వంటా-వార్పు కార్యక్రమానికి సీపీఐ జాతీయ మాజీ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి, తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దశాబ్దాలుగా పేదలకు భూములు, గృహ వసతి కోసం కమ్యూనిస్టులే నిరంతరం పోరాడుతున్నారని గుర్తుచేశారు. నిరుపేదలు ఎంతో ఆశతో కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపిస్తే, నేడు వారి ఇండ్లను కూల్చి రోడ్డున పడేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. నిరుపేదలు నిర్మించుకున్న ఇండ్ల కూల్చివేతలను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని అన్నారు. గుండ్ల సింగారంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్ల స్థలాలు కేటాయించి, పట్టాలు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వం మొండివైఖరి వీడకపోతే కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భూపోరాటాలను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు వుట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, బత్తిని సదానందం, మునిగాల బిక్షపతి, గ్రామ పెద్దలు గాదె మొగిలి, జన్ను కృష్ణ, సిపిఐ నాయకులు మాలోత్ శంకర్ నాయక్, గుంటి రాజేందర్, పొనుగోటి రామగోపాల్ చారి, పూజారి అమృతయ్య, మామునూరి దామోదర్, పూజారి నరేందర్, కేతపాక ప్రసాద్, తాటికొండ ప్రశాంత్, మాలోత్ మంగ, నలువాల సంధ్య, తాటికంటి మమత, గుంటి రజిత, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో భూపోరాట కమిటీ సభ్యులు మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రెవెన్యూ




కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను శుక్రవారం అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ డి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ తహసిల్దార్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బి జె పి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్ బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , ఎంఐఎం పార్టీ ప్రతినిది మజీద్ హుమైన్, సయ్యద్ ఇబ్రహీం,టిడిపి పార్టీ ప్రతినిది ఎర్రవెల్లి రవీందర్ , సి పి యం పార్టీ ప్రతినిధి నరేష్ బి ఎస్ పి పార్టీ ప్రతినిధి సిరిసిల్ల అంజయ్య ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తిమ్మాపూర్ బీజేపీ నేతలు.




తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ (మహాత్మానగర్)లోని మహిళా శిశు వికాస కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. లోగోడ సి ఎస్ ఆర్ నిధులతో మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలను అందించిన సందర్భంగా మహిళా వికాస కేంద్రం యంత్రాంగం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సీఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన ఉచిత కుట్టు మిషన్లను శుక్రవారం రోజున మహిళా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, బూట్ల శ్రీనివాస్, మహురుపు సంపత్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణాచారి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఓదెలు, దురిశెట్టి రమేష్, సుగుణాకర్, భూమ్ రెడ్డి, బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, ప్రేమ్ చంద్, లద్దు తదితరులు పాల్గొన్నారు.

## రన్నింగ్ కాలమ్

ఎవరు అడిగినారని
పెట్రోలిథనాల్ మిక్సింగు
కొడుకుల మేలుకోసమే
గడ్కరీ గారడి ఫిక్సింగు

పాడౌతున్నాయి సారు
మా ఖరీదైన బండి కారు
ఐనా పట్టించుకోరా మీరు
మొండి కేంద్రమంత్రి గారు



-పెనుగొండ బసవేశ్వర్..

## కుటుంబ సమేతంగా కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల ఎస్పీ అశోక్



**కొండగట్టు, జన సైన్యం న్యూస్.**
జగిత్యాల జిల్లా మల్యాల, మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ (ఐపీఎస్) శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.?అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎస్పీకి దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ స్థానాచార్యులు కపిందర్ ఎస్పీ దంపతులకు వేదాశీర్వచనం అందించగా, దేవస్థాన కార్యనిర్వహణ అధికారి (ఈఓ) ఎస్. అంజనారెడ్డి వారికి శేషవస్త్రం కప్పి సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.?ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్లు సునీల్, చంద్రశేఖర్‌లతో పాటు మల్యాల సీఐ, ఎస్ఐలు ఇతర పోలీస్ సిబ్బంది,దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

## తాళ్ళపల్లి పత్తి మిల్లు లో తెల్లవారు జామున అగ్ని ప్రమాదం

**జనసైన్యం సిటి**
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఇల్లంతకుంట మండలం తాళ్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్‌లో అర్ధరాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో పత్తిగింజల బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయి. అర్ధరాత్రి సమయంలో మంటలు చెలరేగడంతో స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.



సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకున్నామణి ఫైర్ ఆఫీసర్ నరేందర్ తెలిపారు . మిల్లు యజమాని శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో ఆస్తి నష్టం 90లక్షల వరకు జరిగినట్లు అయితే మిల్లులో నిల్వ చేసిన పత్తిగింజల బస్తాలకు ఇరువైపులా ఉన్న వడ్ల బస్తాలకు పెద్దగా నష్టం జరగకపోవడం, మధ్యలో ఉన్న పత్తిగింజల బస్తాలకే మంటలు వ్యాపించడం వల్ల ఇంకా ఆస్తి నష్టం బాగా జరగలేదని అన్నారు...అగ్ని ప్రమాదం పలు అనుమానాలకు తావిస్తోంది. అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తూ జరిగిందా? లేక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? అనే కోణంలో అధికారులు దర్యాప్తు చేపట్టారు. అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సిపిఐ జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యులు దొంతరవేన వెంకన్న మృతి బాధాకరం.

### సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

**జనసైన్యం సిటి**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యులు దొంతరవేన వెంకన్న ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమని ఆయన మృతి పట్ల సిపిఐ జిల్లా సమితి పక్షాన సంతాపాన్ని ప్రకటిస్తున్నట్లు సిపిఐ సీనియర్ నాయకులు , మాజీ ఎమ్మెల్యే జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకన్న గత ముప్పయి ఏళ్లకు పైగా కమ్యూనిస్టు పార్టీ లో పనిచేస్తున్నాడని,పార్టీ పట్ల నిబద్ధతతో,నిజాయితీగా ఉండేవాడని,ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి పరితపించేవాడని,గ్రామంలో రైతుల పక్షాన,కార్మికుల పక్షాన నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం నాయకుల,ప్రజాప్రతినిధుల,అధికారుల దృష్టికి తెచ్చేవాడని అలాంటి మంచి మనస్సున్న గొప్ప వ్యక్తి మరణం పట్ల సిపిఐ జిల్లా సమితి పక్షాన సంతాపాన్ని ప్రకటిస్తూ,వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని వెంకటరెడ్డి,శ్రీనివాస్ తెలిపారు.



## మెతుకు పెంటప్ప సేవలు మరువలేనివి.



**జనసైన్యం సిటి**
పద్మశాలి జిల్లా చేనేత సహకార సంఘం వ్యవస్థాపకుడు, స్వాతంత్ర సమరయోధుడు మెతుకు పెంటప్ప పద్మశాలి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ వాసాల రమేష్ అన్నారు. కరీంనగర్ లో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం నివాస ప్రాంగణంలో మెతుకు పెంటప్ప వర్ధంతి సభను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసాల రమేష్ హాజరై మాట్లాడుతూ పద్మశాలి సంఘం బలోపేతం కోసం జిల్లాలో మొట్టమొదటిసారిగా చేనేత కార్మికుల ఉపాధి కోసం చేనేత సహకార సంఘాన్ని కరీంనగర్లో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించాడని అన్నారు. కరీంనగర్ లోని నిరుపేద పద్మశాలి కుటుంబాల కోసం పద్మనగర్, మార్కండేయ కాలనీ ఏర్పాటు చేసినారన్నారు. పద్మశాలి కుటుంబాల పేద విద్యార్థులు విద్య అభ్యసించేందుకుగాను కరీంనగర్లో పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ లో కీలకపాత్ర పోషించాడని అన్నారు. చేనేత కార్మికుల నివేషణ స్థలాల కోసం కృషి చేస్తాడని కొనియాడారు వీరి ఆశయ సాధన కోసం పద్మశాలీలందరం ఐక్యతతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మెతుకు సత్యం, ఉపాధ్యక్షులు స్వర్గం నర్సయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి వోద్నాల రవీందర్ ప్రచార కార్యదర్శి మార్త ప్రకాష్, జిల్లా నాయకులు వేముల చంద్రశేఖర్, మెతుకు వంశీకృష్ణ, మెతుకు కృష్ణ చైతన్య, మెతుకు రఘువీర్, మెతుకు హరీష్ రాగ్, మెతుకు రిషి, గర్దాస్ సతీష్, అరకాల నాగేందర్ తదితరులున్నారు.

## గ్రేస్ మార్కులను మంజూరు చేయడం వల్ల విద్యార్థులకు న్యాయం జరిగింది

**జనసైన్యం సిటి**



R22 విద్యార్థులకు గ్రేస్ మార్కులు మంజూరు, ఇది విద్యార్థుల మరియు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం విజయంగా అభివర్ణించిన స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం .గ్రేస్ మార్కులను మంజూరు చేసిన పరీక్షల విభాగం అధికారులకు మరియు విశ్వ విద్యాలయ ఉన్నత అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు .R22 రెగ్యులేషన్ విద్యార్థులకు గ్రేస్ మార్కులను మంజూరు చేస్తూ జేఎన్టీయూ విశ్వవిద్యాలయ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం (SPF) హర్షం వ్యక్తం చేస్తూ స్వాగతించింది. వేలాది మంది ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం వారికి ఎంతో ధైర్యాన్ని ఇవ్వనుందని అన్నారు.R22 రెగ్యులేషన్ విద్యార్థులకు గ్రేస్ మార్కులు అమలు చేయాలంటూ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం (SPF) గత కొంతకాలంగా అనేక మార్లు వినతి పత్రాలు ఇచ్చి విద్యార్థుల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించడం లో విజయవంతమైందని అన్నారు.. ఈ అంశంపై సంబంధిత అధికారుల దృష్టికి విద్యార్థుల సమస్యలను తీసుకెళ్లింది. వేలాది మంది విద్యార్థులు డిగ్రీ పూర్తి చేయడం, పై చదువులకు ప్రవేశాలు పొందడం, ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవడం వంటి విషయాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఈ గ్రేస్ మార్కుల మంజూరు తో పరిష్కారం కానున్నాయి. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం R22 విద్యార్థులకు గ్రేస్ మార్కులను మంజూరు చేయడం పట్ల SPF సంతోషం వ్యక్తం చేసింది. ఈ నిర్ణయం వల్ల వేలాది మంది విద్యార్థులకు న్యాయం జరిగిందని పేర్కొంది. ఈ సందర్భంగా SPF అధ్యక్షుడు రాహుల్ నాయక్ మాట్లాడుతూ, “R22 గ్రేస్ మార్కుల అంశంపై మొదటి నుంచి చివరి వరకు SPF నిరంతరం పోరాటం చేసింది. విద్యార్థుల సమస్యను విశ్వవిద్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేస్తూ వచ్చింది. చివరకు విద్యార్థులకు అనుకూలంగా నిర్ణయం రావడం ఎంతో ఆనందంగా ఉంది. మా విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించి గ్రేస్ మార్కులను ఆమోదించిన డైరెక్టర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గారికి, విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులకు హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. విద్యార్థుల ప్రయోజనాల కోసం SPF భవిష్యత్తులో కూడా ఇదే విధంగా పనిచేస్తుంది.” అని అన్నారు.SPF నాయకుడు రాజ్ కుమార్ మాట్లాడుతూ, “ఈ నిర్ణయం వేలాది మంది =22 విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుంది. విద్యార్థుల సమస్యను పరిష్కరించిన విశ్వవిద్యాలయ అధికారులకు ధన్యవాదాలు. విద్యార్థుల హక్కులు, సంక్షేమం కోసం SPF భవిష్యత్తులో కూడా నిరంతరం పనిచేస్తుంది.” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు శ్రీను , సాగర్ ,జయరాం , ఆనంద్ ,వసంత్ , తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత దొంతరవేని వెంకన్న మరణం సిపిఐకి,వారి కుటుంబానికి తీరని లోటు.

**జనసైన్యం సిటి**
చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మాజీ జిల్లా కౌన్సిల్ సభ్యులు దొంతరవేని వెంకన్న అకాలమరణం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి, వారి కుటుంబానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ జెడ్పిటిసి అందే స్వామి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం వెంకన్న మృతి చెందడంతో ఆయన మృతదేహంపై రెడ్ క్లాత్, సిపిఐ జెండాను సిపిఐ నాయకులు కప్పి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా స్వామి,లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వెంకన్న సిపిఐ పార్టీ లో చేరినప్పటి నుండి నమ్మిన సిద్ధాంతం కోసం, క్రమశిక్షణతో పని చేస్తూ మండలంలో సిపిఐ బలోపేతం కోసం కృషి చేసాడని,గ్రామ శాఖ కార్యదర్శిగా,జిల్లా కౌన్సిల్ సభ్యులుగా పని చేశారని, ప్రజా సమస్యలపై,రైతుల, కార్మికుల సమస్యలపై సిపిఐ నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవాడని,ఏ ఎన్నికలు వచ్చినా ఇందుర్తి, గాగిరెడ్డిపల్లి,ఒగులాపూర్ గ్రామాలలో సిపిఐ అభ్యర్థులను సర్పంచ్ లుగా,ఎంపీటీసీ లుగా గెలిపించడంలో కీలక భూమిక పోషించేవాడని,నిరంతరం పార్టీ బలోపేతం కోసం పనిచేసేసిన మంచి మనసున్న గొప్ప వ్యక్తి వెంకన్న అని అలాంటి నాయకుడు మృతి చెందడం అత్యంత బాధాకరమని వెంకన్న మృతి పట్ల సిపిఐ తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నట్లు స్వామి,లక్ష్మారెడ్డి తెలిపారు. అంత్యక్రియల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,గూడెం లక్ష్మీ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ,జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,కాంతాల శ్రీనివాస్ రెడ్డి,సీతారాంపూర్ మాజీ సర్పంచ్ గోలీ బాపురెడ్డి,శాఖ కార్యదర్శులు మంద ఎల్లయ్య, ఎం.డి ఉస్మాన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

